సూర్య
నేటి దినపత్రిక
కర్నూలు | నంద్యాల
శుక్రవారం | 03 నవంబర్ 2023 పేజీలు 8

# నగరమా మేలుకో

- కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన టీ జీ భరత్
- బ్రోచర్ ఆవిష్కరించిన నేతలు


బ్రోచర్ విడుదల చేస్తున్న దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్ :**
కర్నూలు నగరంలోని సమస్యలు తెలుసుకొని ప్రజల్లో చైతన్యం తీసుకొస్తామని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. నగరమా మేలులో పేరుతో తెదేపా నగర కమిటీ ఆధ్వర్యంలో కొత్త కార్యక్రమం చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్ ను మౌర్య ఇన్ లో టి.జి భరత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూల్లో ప్రజలు ఎన్నో సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. వాటన్నింటినీ ఈ కార్యక్రమంలో భాగంగా నగర కమిటీ ఆధ్వర్యంలో నేతలు, కార్యకర్తలు తిరిగి క్షేత్ర స్థాయిలో మిగతా 2లో

# ఏపీ టు తెలంగాణ


తెలంగాణకు వలసలు పోతున్న కొత్త పేట గ్రామస్థులు..

- జగన్‌రెడ్డి మారు.. సంగారెడ్డే దిక్కు...
- బతుకుదెరువు కోసం తెలంగాణకు వలసల బాట
- వలసబాట పట్టిన కొత్తపేట, నెరణికి, అరికెర తండా గ్రామస్తులు
- నాడు తెలంగాణ నుండి ఆంధ్రకు... నేడు ఏపీ నుండి తెలంగాణకు వలసలు
- ఉపాధి పనులు కల్పించటంలో విఫలమవుతున్న ప్రభుత్వాలు

**ఆలూరు, మేజర్‌న్యూస్ :**
నాడు తెలంగాణలో ప్రజలు బతుకు తెరువు కోసం ఏపిలో కోనసీమ జిల్లాలకు వలసలు వచ్చి దాదాపు ఆరుఉ నెలల పాటు ఇక్కడ ఉపాధి పొంది తమ జీవనం గడుపుకునేవారు. అయితే ఏపి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నాడు..నేడు పథకం ఎలా పెట్టారో తెలియదు కాని ఏపిలోని రైతులు,కూలీలు వలసలు పోవడంలో నాడు నేడు పథకం సంపూర్ణంగా అమలు అయ్యిందనడంలో సందేహం లేదు. ఏపిలోని పాఠశాలల్లో నూతన మార్పులు తీసుకురావడానికి నాడు నేడు పథకం జగనన్న ప్రారంభించి పాఠశాలలకు నూతన హంగులు దిద్దారు. కాని రైతులు,కూలీల విషయంలో నాడు తెలంగాణ కూలీలు కోనసీమ లాంటి ప్రాంతాలకు వలసలు వెళ్లేవారు.అయితే కాలం మారింది. పరిస్థితులు మారాయి. ఇప్పుడు ఏపి నుండి తెలంగాణకు వలసలు మొదలుపెట్టారు. ఆలూరు నియోజకవర్గంలోని నెరణికి, నెరణికి తాండ, కొత్తపేట, అరికెర తాండ తదితర గ్రామాల ప్రజలు ఖరీఫ్‌లో వర్షాలు సరిగ్గా కురవకపోవడంతో దసరా పండుగ చేసుకొని వసలబాట పట్టారు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పుణ్యమా అని మాకు సంగారెడ్డే దిక్కు అని అక్కడ పత్తి పంటలో కూలీ పనులు చేయడానికి గ్రామంలో దాదాపు సగం కుటుంబాలు టిప్పర్, క్యాంపర్‌లలో బయలుదేరారు. గత ఏడాది సరిగ్గా పంటలు పండకపోగా ఈ ఏడాది వర్షాలు లేక వేసిని పంటలు మొలకెత్తలేదని శనగ, కంది, వేరుశనగ, మిగతా 2లో



## టీడీపీ ఈసారైనా
# సత్తా చాటుతుందా..?

- ఆవిర్భావం నుంచి సత్తా చాటుతున్న వైసీపీ
- 2004, 2009లో కాంగ్రెస్ హవా

**కర్నూలు, సూర్యప్రతినిధి:**
గత 20సంవత్సరాలుగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో తన ప్రభావం కోల్పోయిన తెలుగుదేశంపార్టీ రానున్న 2024 ఎన్నికల్లో సత్తా చాటుతుందా లేదంటే మరోమారు చతికిలపడుతుందా అన్న చర్చప్రస్తుతం రాజకీయ విశ్లేషకుల్లో ప్రధానంగా ఉంది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావించిన తర్వాత 1983 నుంచి 1999 వరకు జరిగిన ఎన్నికల్లో ప్రభావం చూపి పసుపు దళం ఆ తర్వాత జిల్లాలో నామమాత్రపు పార్టీగా మిగిలిపోయింది. పార్టీకి నాయకత్వ బలం పుష్కలంగా ఉన్న జనం నుంచి ఆశించిన ఫలితాలు రాకపోవడంతో పార్టీ రెండు దశాబ్దాలుగా ఇబ్బందులు పడుతోంది. రాష్ట్రంలో 2002-03 మధ్యకాలంలో దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేసిన పాదయాత్ర ఫలితం 2004 ఎన్నికల నాటి నుంచి తీవ్రస్థాయిలో చూపుతోంది. 1983 నుంచి 1999 వరకు కాంగ్రెస్, తెలుగుదేశం మధ్య నువ్వా నేనా అన్న రీతిలో జిల్లా రాజకీయాలు కొనసాగాయి. 2004, 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ ఏకపక్షంగా ఫలితాలను రాబట్టుకుంది. దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణానంతరం ఆయన కుమారుడు వైఎస్ జగన్ కాంగ్రెస్ పార్టీలో విబేధించి 2011లో సొంతంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని స్థాపించి ఓదార్పుయాత్రతో జనంలోకి వెళ్లి తనకుంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. ఆయనకు మద్దతుగా ఉన్న పలువురు కాంగ్రెస్, ప్రజారాజ్యం ఎమ్మెల్యేలపై నాటి స్పీకర్ అనర్హత వేటు వేయడంతో 2012లో ఉప ఎన్నికలు జరిగాయి. ఇందులో భాగంగా ఉమ్మడి జిల్లాలోని ఆళ్ళగడ్డ, ఎమ్మిగనూరు నియోజక వర్గాల్లో కూడా ఉప ఎన్నికలను నిర్వహించారు. ఆ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులు ఇద్దరు ఘనవిజయం సాధించి పార్టీకి పునాదులు వేశారు. ఆ తర్వాత ఆ పార్టీ 2014, 2019 ఎన్నికలను ఏకపక్షంగా తన వశం మిగతా 2లో

## కరువు మండలంగా ప్రకటించాలంటూ
# రోడ్డు దిగ్బంధం

**తుగ్గలి, మేజర్‌న్యూస్:**
జిల్లాలో అత్యంత వెనుకబడిన తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించే దాకా ఆందోళన కార్యక్రమాలు ఆగవంటూ గురువారం తుగ్గలిలోని ఎంపీడీవో కార్యాలయ సమీపంలో ఉన్న బెంగుళూరు-మంత్రాలయం హైవేపై రైతులు పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు ఆందోళనకు దిగారు. రైతులకు టీడీపీ, సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్, జనసేన పార్టీలు మద్దతు తెలిపి ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు. రోడ్డుకు ఇరువైపులా ఎద్దుల బండ్లను అడ్డంగా పెట్టి రాస్తారోకో మిగతా 2లో



రాస్తారోకో నిర్వహిస్తున్న దృశ్యం

## అప్పులబాధ తాళలేక
# కౌలు రైతు ఆత్మహత్య

**గడివేముల, మేజర్‌న్యూస్ :**
మండలంలోని పెసరవాయి గ్రామానికి చెందిన ఎర్రొల్ల శివ (25) తన తండ్రికి వయస్సు మీదపడటంతో కుటుంబ బాధ్యతలు మిగతా 2లో


మృతి చెందిన ఎర్రొల్ల శివ

## అన్ని పోలింగ్ స్టేషన్లను
# పరిశీలించండి : కలెక్టర్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:**
కేంద్ర ఎన్నికల కమిషన్ గైడ్ లైన్స్ ప్రకారం అన్ని సక్రమంగా ఉండేలా ప్రతి పోలింగ్‌స్టేషన్‌ను పరిశీలించాని జిల్లా కలెక్టర్ జి.సృజన ఈఆర్‌ఓలను ఆదేశించారు. గురువారం జిల్లా మిగతా 2లో


మాట్లాడుతున్న కలెక్టర్ జి.సృజన

# టీడీపీ ఈసారైనా సత్తా చాటుతుందా..?

(మొదటిపేజీ తరువాయి)

చేసుకుంది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన అనంతర మొట్టమొదటిగా 1983లో ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఆలూరు, ఆదోని, కోవెలకుంట్ల, నంద్యాల, ఆత్మకూరు (శ్రీశైలం), ఆళ్ళగడ్డ, పాణ్యం, కర్నూలు నియోజకవర్గాల్లో విజయం సాధించింది. కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు, కోడుమూరు, పత్తికొండ, డోన్ నియోజకవర్గాల్లో మాత్రమే గెలిచింది. నందికొట్కూరు నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన బైరెడ్డి శేషశయనారెడ్డి విజయం సాధించారు. ఆ తర్వాత ఏర్పడిన రాజకీయ సంక్షోభం ఫలితంగా రెండేళ్లకే మరోమారు రాష్ట్ర శాసనసభకు ఎన్నికలు నిర్వహించారు. ఆ ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ పత్తికొండ, డోన్, కోవెలకుంట్ల, నంద్యాల, నందికొట్కూరు, ఆత్మకూరు(శ్రీశైలం), ఎమ్మిగనూరు నియోజకవర్గాల్లో గెలువగా కాంగ్రెస్ పార్టీ ఆలూరు, ఆదోని, ఆళ్ళగడ్డ, పాణ్యం, కర్నూలు నియోజకవర్గాలను కైవసం చేసుకుంది. ఇక 1989ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక నియోజకవర్గాల్లో విజయం సాధించి సత్తా చాటుకుంది. ఆ పార్టీ ఆలూరు, ఆదోని, పత్తికొండ, డోన్, నంద్యాల, నందికొట్కూరు, ఆత్మకూరు, పాణ్యం, కర్నూలు నియోజకవర్గాల్లో గెలువగా, తెలుగుదేశం పార్టీ ఎమ్మిగనూరు, ఆళ్ళగడ్డ, కోవెలకుంట్ల నియోజకవర్గాల్లో మాత్రమే తన ఖాతాల్లో వేసుకుంది. 1994 నాటికి తిరిగి తెలుగుదేశం పార్టీ పుంజుకొని ఆదోని, ఎమ్మిగనూరు, పత్తికొండ, డోన్, నంద్యాల, నందికొట్కూరు, ఆత్మకూరు, ఆళ్ళగడ్డ నియోజకవర్గాల్లో విజయం సాధించింది. ఇక కాంగ్రెస్ పార్టీ కోడుమూరు, డోన్, శ్రీశైలం, పాణ్యం నియోజకవర్గాలను తన వశం చేసుకుంది. 1999లో తెలుగుదేశం పార్టీ ఏకపక్షంగా తన సత్తాను చాటుకుంది. కర్నూలు, పాణ్యం, ఆళ్ళగడ్డ, శ్రీశైలం, నందికొట్కూరు, నంద్యాల, డోన్, పత్తికొండ, ఆదోని, ఎమ్మిగనూరు నియోజకవర్గాల్లో ఆ పార్టీ అభ్యర్థులు పాగా వేశారు. కాంగ్రెస్ పార్టీ ఆలూరు, కోడుమూరు, కోవెలకుంట్ల నియోజకవర్గాల్లో మాత్రమే గెలిచింది. ఆ తర్వాత దివంగత వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన 2004 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పాణ్యం, ఆళ్ళగడ్డ, నందికొట్కూరు, నంద్యాల, కోవెలకుంట్ల, డోన్, కోడుమూరు, ఎమ్మిగనూరు, ఆదోని, ఆలూరు, శ్రీశైలం నియోజకవర్గాల్లో విజయం సాధించి తిరుగులేని ఆధిక్యతను సాధించింది. కాంగ్రెస్ మద్దతుతో కర్నూలులో సీపీఎం అభ్యర్థి విజయం సాధించారు. తెలుగుదేశం పార్టీ పత్తికొండ నియోజకవర్గంలో మాత్రమే గెలిచింది. ఆ తర్వాత 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు కర్నూలు, పాణ్యం, శ్రీశైలం, నందికొట్కూరు, నంద్యాల, కోడుమూరు, ఎమ్మిగనూరు, ఆలూరు నియోజకవర్గాల్లో గెలిచారు. తెలుగుదేశం పార్టీ ఆదోని, మంత్రాలయం, పత్తికొండ, డోన్ నియోజక వర్గాలు మాత్రమే దక్కాయి. ఆ తర్వాత 2012 ఉప ఎన్నికల్లో వైసీపీ మంత్రాలయం, ఆళ్ళగడ్డ నియోజక వర్గాల్లో ఘనవిజయం సాధించగా, 2014 సాధారణ ఎన్నికల్లో పత్తికొండ, బనగానెపల్లె, ఎమ్మిగనూరు వర్గాలు మినహా మిగిలిన 11నియోజకవర్గాల్లో వైసీపీ అభ్యర్థులు పార్టీ జెండాను ఎగురవేశారు. మరో ఐదేళ్లకు 2019లో జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఒక్క నియోజక వర్గంలో కూడా గెలువలేకపోయింది. ఇక మరో 6నెలల్లో రాష్ట్ర శాసనసభకు సాధారణ ఎన్నికలు జరుగనున్న తరుణంలో తెలుగుదేశం పార్టీ జిల్లాలో ఇప్పటికైనా పూర్వ వైభవాన్ని సాధిస్తుందా లేదా అన్నది చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో ఎన్నడూ లేనంత సంచలన సంఘటనలు జరుగుతుండగా వైఎస్ జగన్ ఆధ్వర్యంలోని ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించిదన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న సమయంలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు అవినీతి చేశారంటూ సీఐడీ పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపారు. దీంతో రాష్ట్ర రాజకీయాల్లో కుదుపు ఏర్పడింది. చంద్రబాబు అరెస్టు విషయంలో ప్రజల నాడి ఎలా ఉంటుందో ఎన్నికల్లో మాత్రమే తేలుతుందని విశ్లేషకులు అభిప్రాయాలు పడుతున్నారు. రాష్ట్ర రాజకీయాల్లో ఎన్నడూ లేని విధంగా భిన్నమైన వాతావరణం నెలకొన్న కారణంగా ప్రజలు తమ అభిప్రాయాన్ని బహిర్గతం చేయడానికి ఆసక్తి చూపడం లేదని వారంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు ఈసారి తెలుగుదేశం పార్టీకి అండగా ఉంటారా యథావిధిగా వైసీపీ అభ్యర్థులనే బలపరుస్తారా అన్నది తెలియడానికి మరో 6నెలల సమయం వేచి చూడాల్సిందేనని వారంటున్నారు.

కరువు మండలంగా ప్రకటించాలంటూ

## రోడ్డు దిగ్బంధం

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్ఐ మల్లికార్జున సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీ నాయకులు తిరుపాల్‌నాయుడు, రాతన ఈరమ్మ, సుల్తాన్, శ్రీరాములు, కొమ్ము వెంకటేష్, సర్పంచ్ రాముల విజయ్, మనోహర్‌చౌదరి, క్రిష్ణమూర్తిచౌదరి, ఉప్పర్లపల్లి అప్ప వేణు, నీలా మనోహర్, మారెళ్ళ ధృవమూర్తి, కూసినేని రవి, జొన్నగిరి లక్ష్మణస్వామి, రవియాదవ్, సంఘాల క్రిష్ణ, మామలకుంట్ల ఎల్లప్పయాదవ్, వెంకటేష్, గురుదాస్ పాల్గొన్నారు.

## అన్ని పోలింగ్ స్టేషన్లను పరిశీలించండి

(మొదటిపేజీ తరువాయి)

అధికారులు, స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలతో ఎన్నికలు, రీ సర్వే, హౌసింగ్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి పోలింగ్ స్టేషన్‌ను వ్యక్తిగతంగా పరిశీలించి సెక్యూరిటీ, ఇతర లాజిస్టిక్స్ అంశాలను పరిశీలించి అన్ని కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రకారం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్ల ముసాయి జాబితాకు సంబంధించి అనామలిస్, జంక్ క్యారెక్టర్స్‌కు సంబంధించి ఏమైనా అర్జీలు ఉంటే వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. ఉపాధి హామీ పనులకు సంబంధించి కూలీలకు పనులు కల్పించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. జేసీ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ రీసర్వేకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అన్ని గ్రామాల్లో గ్రౌండ్ ట్రూతింగ్ త్వరితగతిన పూర్తి చేసి నవంబర్ 20న నాటికి విలేజ్ సెక్రటరీ, వీఆర్వో లాగిన్‌లో డేటా ఎంట్రీ పూర్తి చేయాలని సంబంధిత డివిజనల్ అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ భార్గవతేజ, ఇన్‌చార్జి డీఆర్వో మల్లికార్జునుడు, కర్నూలు ఆర్డీవో హరిప్రసాద్, పత్తికొండ ఆర్డీవలో రామలక్ష్మి, డ్వామా పీడీ అమర్నాథ్‌రెడ్డి, జడ్పీ సీఈవో నాసరరెడ్డి, ఈఆర్వోలు, ఇన్‌చార్జి హౌసింగ్ పీడీ సిద్ధలింగమూర్తి పాల్గొన్నారు.

## ఏపి టు తెలంగాణ

(మొదటిపేజీ తరువాయి)

ఉల్లి, పత్తి తదితర పంటలు వేసిన రైతులు పెట్టుబడులు రాక అబోదిబోమంటున్నారని ప్రభుత్వం కరువు మండలాలుగా ప్రకటించినా ఇంతవరకు రైతులకు ఎటువంటి సహాయక చర్యలు కాని, ఉపాధి పనులు కాని కల్పించలేదన్నారు. ప్రభుత్వం కూలీలకు ఉపాధి పనులు కల్పిస్తామని పేపర్లలో ప్రకటనలు ఇస్తున్నారు కాని ఆచరణలో మాత్రం విఫలమవుతున్నారని అంటున్నారు. ఇప్పటికైనా గ్రామాల గ్రామాల ప్రజలు వలసబాట పట్టకుండా ముఖ్యమంత్రి సంక్షేమ పథకాల బటన్‌లే కాకుండా ఉపాధి పనుల బటన్ నొక్కాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## నగరమా మేలుకో

(మొదటిపేజీ తరువాయి)

తెలుసుకుంటారన్నారు. దీంతో పాటు ఈ నాలుగున్నర సంవత్సరాల పాలనలో జరిగిన నష్టాన్ని ప్రజలకు వివరించనున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యలు తెలుసుకొని 2024 – 2029 విజన్ డాక్యుమెంట్ ను ప్రకటిస్తామన్నారు. గత ఎన్నికల సమయంలోనే తాను ఒక విజన్ డాక్యుమెంట్ తో ప్రజల్లోకి వెళ్లినట్లు టి.జి భరత్ గుర్తు చేశారు. అనంతరం నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టి.జి భరత్ ను ఎమ్మెల్యేగా చేసుకుంటామన్నారు. అందుకు ప్రజల్లో చైతన్యం తీసుకొస్తామన్నారు. నగరమా మేలుకో కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో తీసుకెళుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాగరాజు యాదవ్, కార్పొరేటర్ పరమేష్, నేతలు అబ్బాస్, రామాంజనేయులు, గున్నామార్క్, ఏసు, రమీజ్, జియా, మహిళా నాయకురాళ్లు రాజ్యలక్ష్మి, విజయలక్ష్మి, నాగేశ్వరమ్మ, ఉమామహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధ తాళలేక

## కౌలు రైతు ఆత్మహత్య

(మొదటిపేజీ తరువాయి)

చూసుకునేవాడు. గత ఏడు సంవత్సరాల నుంచి గ్రామానికి చెందిన రైతుల పొలాలు కౌలుకు తీసుకుని సాగు చేసేవాడు. గత రెండు సంవత్సరాల నుంచి పంటలు సరిగ్గా పండకపోవడంతో పొలం కోసం పెట్టిన పెట్టుబడుల అప్పులు, కుటుంబ ఖర్చుల కోసం తీసుకున్న అప్పులు ఎక్కువై తీర్చలేక మనస్థాపానికి గురై గత నెల 26వ తేదీన ఉదయం తన ఇంటి పైకి ఎక్కి పురుగుల మందు సేవించాడు. కుటుంబ సభ్యులు గమనించి చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స అందిస్తుండగా గురువారం తెల్లవారుజామున కోలుకోలేక మృతి చెందినట్లు తండ్రి ఎర్రొల్ల లింగమయ్య తెలిపారు. తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై బిటి వెంకటసుబ్బయ్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ చేతులమీదుగా

## రైతు భరోసా కేంద్రం ప్రారంభోత్సవం

**ఆదోని రూరల్, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని మదిరె గ్రామంలో రైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్‌లు ప్రారంభించారు. గురువారం గడప గడప కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితాలో ఆదోని మండలం కూడ ఉందని భయాందోలన చెందాల్సిన అవసరం లేదని రైతులకు భరోసా ఇచ్చారు. రైతులు రైతు భరోసా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ మహాదేవమ్మ, సర్పంచు నారాయణ, ఏఈపిఆర్ మాలిక్, వ్యవసాయ అధికారి అశోక్ కుమార్‌రెడ్డి, మండలాల అధికారులు, సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రైతు భరోసా ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

ఆలయ నిర్మాణాలను

## వేగవంతం చేయాలి : ఎమ్మెల్యే శిల్పా

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో చేపడుతున్న ఆలయ నిర్మాణ పనులను ఆలస్యంగా చేయకుండా త్వరిత గతిన పూర్తయ్యేలా చేయాలని, ఇందుకు తనవంతు సహాయ సహకారాలు ఉంటాయని శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి ఆలయ పునఃప్రారంభానికి ఎమ్మెల్యే శిల్పా భూమిపూజ చేసి, పట్టణంలోని రామాలయ నిర్మాణ పనులను పరిశీలిం చి ఇందిరానగర్ సచివాలయ పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో శిల్పా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణాపురం గ్రామంలో శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామి దేవాలయ పునఃప్రారంభించడం సంతోషకరమని, తనవంతు సహాయ సహకారాలు ఆలయానికి ఎప్పుడు ఉంటాయని



శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామి దేవాలయానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి

- రామాలయ ఆలయ నిర్మాణ పనులను పరిశీలించిన శిల్పా
- కృష్ణాపురంలో వెంకటేశ్వర స్వామి ఆలయానికి భూమి పూజ
- జగనన్న సురక్షను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

అన్నారు. పట్టణంలోని పురాతన రామాలయ నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయని తన దృష్టికి రావడంతో నిర్మాణ పనులను పరిశీలించి అధికారులు నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పిజిఎఫ్ కొరకు 10 నుంచి 20 లక్షలు అందిస్తానని, నిర్లక్ష్యం వీడి పనులు వేగవంతం చేయాలని అన్నారు. ప్రతి ఇంటికి మెరుగైన వైద్యం అందించి ఉచితంగా మందులు పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పేదల ఇంటివద్దకే వైద్యసేలందిస్తున్నామని, అందరు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యం ఈ కార్యక్రమానికి శ్రీకారం చట్టారని, వైద్యులు, సిబ్బంది ప్రజలు సరైన రీతిలో అవగాహన కల్పించి వైద్య సేవలంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎవరి స్థలాల్లో వారు హద్దులు చూసుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

**పాములపాడు, మేజర్ న్యూస్ :** రోడ్డు విస్తరణలో ఇరువైపులా ఉన్న భవనాల దుకాణాల యజమానులుఎవరిస్థలాల్లో వారు హద్దులు చూసుకోవాలని ఎంపీడీవో గోపికృష్ణ, ఎస్ఐ అశోక్‌లుఅన్నారు.మండలకేంద్రంలో కర్నూలు గుంటూరు రహదారి మిట్టకందల చెలిమిళ్ళ వెళ్లే రహదారుల్లో రోడ్డు పై ఇరువైపులా ఉన్న భవన యజమానులు మరియు దుకాణ యజమానులకు గురువారం ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ట్రాఫిక్ పెరిగిపోవడం వల్ల దుకాణ యజమానులు వారు స్థలాలను కాకుండా ప్రభుత్వ స్థలంలోకి ముందుకు జరగడం వల్ల ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని అన్నారు ఆర్ అండ్ బి స్థలం ఎంత వరకు ఉంటే అంతవరకు దుకాణాలు స్వచ్ఛందంగా తొలగించాలని కోరారు. 15 రోజుల గడువుల్లోగా స్వచ్ఛందంగా తొలగించాలన్నారు. లేనిపక్షంలో స్వయంగా అధికారులు దగ్గర ఉండి తొలగించాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు. ఇదివరకే అందరికీ నోటీసులు ఇచ్చామని అన్నారు.ఈ సమావేశంతో దుకాణ యజమానులు, భవన యజమానుల్లో ఆందోళన నెలకొంది. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి శ్రీనివాస్ నాయుడు, పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్ దుకాణాల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# అవుకులో గడపగడప కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే కాటసాని

**అవుకుమేజర్,న్యూస్ః** మండలకేంద్రమైన అవుకులో గురువారం బనగానపల్లె శాసన సభ్యుడు కాటసాని రామిరెడ్డి చల్లా కుటుంబ సభ్యులతో కలిసి గడపగడపకు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో భాగంగా మండల కేంద్రమై అవుకులోని పాత పోస్టాఫీసు రోడ్డు , ఈబీసీ కాలనీ, ఇందిరమ్మ కాలనీ, అంబేద్కర్ కాలనీ తదితర కాలనీల్లో గడప గడప కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేవా అని విచారించారు. అర్హులైన వారికి ఎవరికైనా సంక్షేమ పథకాలు ఇంకా అందకుంటే వారికి అందేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా బనగానపల్లె ఆర్.అండ్.బి రోడ్డు నుండి కోవెలకుంట్ల ఆర్.అండ్‌బి రోడ్డు వరకు గ్రామ పంచాయితీ నిధులు 25లక్షలు, మండల పరిషత్ నిధులు 15లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అవుకు మండలాద్యక్షులు చల్లా రాజశేఖర్ రెడ్డి, అవుకు గ్రామ ఉప సర్పంచ్ చల్లా రఘునాథ రెడ్డి, నంద్యాల జిల్లా వైకాపా ప్రధాన కార్యదర్శి ముడియాల


సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

జయచంద్రా రెడ్డి, అవుకు మండల వైకాపా ఇంచార్జి కాటసాని తిరుపాల్ రెడ్డి, యువ నాయకులు చల్లా విఘ్నేశ్వర రెడ్డి, కాటసాని ఓబుల్ రెడ్డి, చల్లా విక్రాంత్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ దుగ్గిరెడ్డి రవీంద్రనాథ రెడ్డి, పోతిరెడ్డి శ్రీనివాస రెడ్డి, కాంట్రాక్టర్ మద్దయ్య, పలువురు ప్రజలు వైకాపా కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# టిడిపితోనే సామాజిక న్యాయం..ధర్మారం మన్నె పెద్దనాగిరెడ్డి


కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః** తెలుగుదేశం పార్టీ స్థాపించినదే సామాజిక న్యాయం చేయడానికని, రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి సమాంతరంగా న్యాయం జరగాలంటే ఒక్క నారా చంద్రబాబునాయుడితోనే సాధ్యపడుతుందని టిడిపి సీనియర్ నాయకులుధర్మారం మన్నె పెద్దనాగిరెడ్డి అన్నారు. బాబు ష్యూరిటీ..భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని గురువారం ప్యాపిలి పట్టణంలో నిర్వహించారు. వార్డులోని ఇంటింటికి తిరుగుతూ టిడిపి ప్రకటించిన మేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు ధర్మారం మన్నె పెద్దనాగిరెడ్డి మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో ప్రజలకు సమాంతర న్యాయం జరగడం లేదని, సిఎం జగన్ రాక్షస పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ప్రజలు ప్రశాంతంగా జీవించేవారని, న్యాయబద్ధమైన పాలన చేస్తూ ప్రజల కష్టసుఖాలలో చంద్రబాబునాయుడు పాలుపంచుకునేవారన్నారు. కావున రాబోయే ఎన్నికలలో ప్రజలకు అండగా నిలిచే పార్టీకి మద్దతివ్వాలని, చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని ఆయన ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షుడు భూశెట్టి చిన్నసుంకయ్య, నాయకులు గొల్ల రామ్మోహన్‌యాదవ్, నడిగడ్డ నాగేంద్ర, ప్రిన్సిపాల్ మధుకుమార్, చల్లా అనుదీప్, గండికోట పెద్దరామాంజినేయులు, ఆర్.మల్లికార్జున, బసిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, బ్యాంక్ శీను, బాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ ..నంద్యాల టీడీపీ ఇంఛార్జి మాండ్ర



**పాములపాడు, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుతో భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందని నంద్యాల పార్లమెంట్ ఇంచార్జి మండ్ర శివానందరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో టీడీపీ ‘భవిష్యత్తుకు గ్యారెంటీ –ఇది బాబు గ్యారెంటీ’ కార్యక్రమంనిర్వహించారు.ఈ సందర్భంగా మాండ్ర శివానందరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టో రాష్ట్రంలో ఉన్న 5కోట్ల మంది ప్రజల భవిష్యత్తుకు భరోసా కల్పిస్తుందని, భవిష్యత్తు గ్యారెంటీ పథకాలతో వైసీపీ ప్రభుత్వానికి భయం పట్టుకుందని అన్నారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్ర అభివృద్ధిని అధోగతి పాలు చేసిందని విమర్శించారు. విద్యుత్ చార్జీలు, చెత్త పన్ను, ఇంటి పన్ను, నిత్యాపసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచుతూ సామాన్యులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. టీడీపీలో కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు చంద్రబాబు నాయుడు ని స్కిల్ డెవలప్మెంట్ అనే కేసులో అక్రమంగా అరెస్టు చేయించారని మధ్యంతరం మంజూరుతో జైలు నుండి విడుదలై వచ్చారని ఇలాంటి సైకో పాలన ప్రజలకు అవసరం లేదని వచ్చే ఎన్నికల్లో టిడిపి టిడిపికి ఓట్లు వేసి ఈ ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణి చేసి టిడిపి గెలిచాక చేసే కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గోవిందు, బండ్లమూడి వెంకటేశ్వరరావు, మధు కృష్ణ, మండల అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, తిమ్మారెడ్డి, జనార్ధన్ రెడ్డి, లింగాల సర్పంచ్ ,మల్లేశ్వర్ రెడ్డి, మైనార్టీ నాయకులు కరీం భాషా, బషీర్ అహ్మద్, ఆదిరెడ్డి, నాగలక్ష్మి రెడ్డి, పూసల కృష్ణ, నాగార్జున రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# భాష్యం స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :**

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతన్న విద్యార్థులకు భాష్యం స్కూల్‌లో అడ్మిషన్ లేకపో యినా క్లాసులు చెబుతూ వేలకు వేలు ఫీజులు వసూళ్లు చేస్తున్నా భాష్యం స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రంగప్ప, అబ్దుల్లా కోరారు. ఈ మేరకు గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి రంగారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరులో ఉన్న భాష్యం స్కూల్ ప్రభుత్వ నిబంధనలు పాటించడం లేదన్నారు. వెంటనే అధికారులు విచారణ చేసి పాఠశాలపై చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ సిటీ అధ్యక్ష, కార్యదర్శులు అమర్, సాయిఉదయ్ పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ల లారీ బోల్తా ..తప్పిన పెను ప్రమాదం


నల్లమల ఘాట్ రోడ్డులో బోల్తా పడిన సిలిండర్ల లారీ

**మహానంది, మేజర్‌న్యూస్ః** నంద్యాల గిద్దలూరు రహదారిలోని నల్లమల అడవిలో భారత్ గ్యాస్ సిలిండర్లతో వెళ్తున్న లారీ బోల్తా పడింది. ఎలాంటి ప్రమాదం జరుగక పోవడంతో పెను ప్రమాదం తప్పినట్లయింది. నిండు సిలిండర్లతో వెళ్తున్న లారీ ఘాట్ రోడ్డులోని ప్రకాశం జిల్లా పరిధిలో బోల్తా పడింది. దాదాపు గంటసేపు ట్రాఫిక్ జామ్ కావడంతో గిద్దలూరు పోలీసులు సమాచారం అందుకొని ట్రాఫిక్‌ను నియంత్రించారు.

# నాటుసారా విక్రేత అరెస్టు

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** నగరంలోని వీకర్‌సెక్షన్ కాలనీలో నాటుసారా విక్రయిస్తున్న మహాలక్ష్మి అనే మహిళను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు 4వపట్టణ ఎస్ఐ సునిల్‌కుమార్ తెలిపారు. గురువారం స్థానిక వీకర్‌సెక్షన్ కాలనీ ప్రాంతంలో నాటుసారా విక్రయిస్తున్నారన్న సమాచారంలో 4వపట్టణ పోలీసులు దాడి చేసి సారా విక్రయిస్తున్న మహాలక్ష్మి దగ్గర 10లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. ఆమెను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలిచినట్లు ఎస్ తెలిపారు.

# చీడపీడల నివారణతో నాణ్యమైన పంట

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** మిరప తెగుళ్లను ప్రాథమిక దశలో నిర్మూలిస్తేనే మేలని,నాణ్యమైన పంట ఉత్పత్తులు పొందడానికి రషీన్ బన్ చక్కటి నియంత్రణ ఉత్పత్తిగా పని చేస్తుందని జిఏవిఎల్, మేనేజింగ్ డైరెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మిరప సాగు చేసిన రైతులు అధిక శాతం తెగుళ్ల బెడదను ఎదుర్కోవడం సర్వ సాధారణంగా మారిందని గుర్తు చేశారు. వాటిని ప్రాథమిక దశ లోనే నివారణ చర్యలతోనే రైతులు నాణ్యమైన పంట దిగుబడులను సాధించగలరని అధికారులు, నిపుణులు సూచిస్తున్నారన్నారు. నిస్సాన్ కెమికల్ కార్పొరేషన్ కనుగొన్న, అభివృద్ధి చేసిన పేటెంట్ కెమిస్ట్రీతో పుష్పించే దశలో మిరప పంటను సంరక్షించు కోవడానికి వీలుగా గోద్రెజ్ ఆగ్రోవేట్ సహకారంతో “ రషీన్ బన్” మార్కెట్లోకి విడుదల చేసిందని సూచించారు. పుష్పించే దశ మిరపలో విస్తృత శ్రేణి తెగుళ్లకు ఒకే దెబ్బతో నాశనం చేసే శక్తి రషీన్‌బన్ సొంతమన్నారు. తద్వారా నాణ్యమైన పంట దిగుబడులు పెంపొందించుకోవచ్చన్నారు.

# సౌత్ జోన్ కబడ్డీ పోటీలకు గోనెగండ్ల విద్యార్థి ఎంపిక


ఎంపికైన ఖాజాహుస్సేన్

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** సౌత్‌జోన్ కబడ్డీ పోటీలకు గోనెగండ్లకు చెంది న ఖాజాహుస్సేన్ ఎంపికయ్యారు. ఈ పోటీలు ఈ నెల 9వ తేదిన కాకి నాడలో జరుగుతున్నట్లు క్రీడాకార లడు ఖాజహుస్సేన్ తెలిపారు. అనంతపురంజిల్లా శ్రీకృష్ణదేవారాయ యూనివర్సిటీ ఆర్ట్స్ కళశాలలో డిగ్రీ చదువుతున్నాడు. అనంతపురంలో జరిగి పోటీలలో ఖాజాహుస్సేన్ ప్రతిభ కనపడచడంతో సౌత్ జోన్ ఎంపిక చేశారు. ఈ సందర్భంగా క్రీడాకారుడు మాట్లా డుతూ సౌత్ జోన్ కబడ్డీ పోటీలను ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు. అయితే ప్రో కబడ్డీ లీగ్ ఆడటమే నా లక్ష్యం అని ఆయన తెలిపారు. గోనెగండ్ల ప్రజలు, క్రీడాకారులు,విద్యార్థి సంఘం నాయకులు,యువకులుఅభినందనలు తెలిపారు.

# నైపుణ్యం గల క్రీడాకారులకే జట్టులో చోటు


పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** క్రీడానైపుణ్యం గల క్రీడాకారులకే జిల్లా ఎస్‌జీఎఫ్ జట్టులో చోటు ఉంటుందని జిల్లా కార్యదరి జోసెఫ్ లక్ష్మయ్య స్పష్టం చేశారు. గురువారం స్థానిక ఔట్‌డోర్ స్టేడియంలో జరిగిన షూటింగ్‌బాల్, శిలంబం, సాఫ్ట్‌టెన్నిస్, మాల్కం, స్వేమార్షల్ ఆర్ట్స్ క్రీడాంశాల జట్ల ఎంపిక పోటీల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా జట్ల ఎంపికలో ఎటువంటి సిఫారసులు చెల్లవని కేవలం క్రీడా నైపుణ్యం గల క్రీడాకారులకు మాత్రమే చోటు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బాష, కిషోర్, ఈశ్వర్, నవీన్, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి వెంకటేశ్వర్లు, పద్మలత, దోర్తి, జయమ్మ, జయగణపతి, పాండు పాల్గొన్నారు.

# విజేతలుగా తిరిగి రండి


జట్లకు వీడ్కోలు చెబుతున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా క్రీడాకారులు ప్రతిభ చూపి పతకాలతో విజేతలుగా తిరిగి రావాలని జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి జి.లక్ష్మయ్య ఆకాంక్షించారు. ఈ నెల 3వతేదీ నుంచి 5వతేదీ వరకు అనకాపల్లి జిల్లా నిమ్మపల్లిలో జరుగనున్నఅండర్–17 బాలబాలికల స్కూల్ గేమ్స్ హాకీ రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా క్రీడాకారులు ప్రతిభ చాటాలన్నారు. గురువారం స్థానిక ఔట్‌డోర్ స్టేడియంలో జరిగిన జిల్లా జట్ల వీడ్కోలు కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. బాలుర జట్టు కోచ్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లా జట్టు రాష్ట్రస్థాయి పోటీల్లో మంచి ప్రతిభ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా హాకీ సంఘం కార్యదర్శి దాసరి సుధీర్,జట్టు మేనేజర్ శ్రీనివాసులు, వీరన్న, జయమ్మ, బాష పాల్గొన్నారు.

సూర్య



## ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి అందరూ సహకరించాలి..ఎమ్మెల్యే గంగుల నాని

ఆస్పత్రికి విరాళం ఇచ్చిన దాతను సన్మానించిన ఎమ్మెల్యే మరియు డాక్టర్ల బృందం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంగుల నాని

**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి అంద రూ సహకరించాలని శాసనసభ్యులు గంగుల నాని పిలుపునిచ్చారు.ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి ఎమ్మెల్యే గంగుల నాని మి త్రుడు మనోహర్ సుమారు 11 లక్షల రూపాయల విలువైన ఇన్ఫ్రాస్ట్రక్చర్ను విరాళంగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగాప్రభుత్వ హాస్పిటల్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో శాసన సభ్యులు నాని మాట్లాడుతూ మొదట 30 పడగలుగా ఉన్న ఆసుపత్రిని 50 పడకలుగా చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని వసతులు తీర్చడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నూతన ఆసుపత్రిలో ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు కోసం తన మిత్రుడు మనోహ ర్‌ను కోరగా ఆయనే వెంటనే స్పందించి పది లక్షల 99 వేల 700 రూపాయల విలువగల ఇన్ఫ్రా సెక్షన్‌ను విరాళంగా అందజేశారన్నారు. ఆయనకు ఈసందర్భంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రికి అందరూ సహకరించాలని ఎమ్మెల్యే గంగుల నాని కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గత సంవత్సరంలో ఆళ్లగడ్డకు వచ్చిన సందర్భంగా ఎనిమిది కోట్ల రూపాయల నిధులను ఆసుపత్రి కొరకుమంజూరు చేయడం జరిగిందన్నారు. ఆ నిధులను మంజూరు చేస్తూ ఈరోజు జీవో విడుదల చేయ డం జరిగందన్నారు.త్వరలోటెండర్లు పిలిచి పనులను ప్రారంభించడం జరుగుతుంది అన్నారు. అంతకు ముందుగా ఆసుపత్రి సూపరిండెంట్ సుజాత మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి శాసన సభ్యులు గంగుల నాని కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి ఇన్ఫ్రా స్ట్రక్చర్‌ను విరాళంగా అందించిన దాత మనోహర్‌కు ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు. అనంతరం ఎండిఓ మహబూబ్ ఖాన్, కమిషనర్ రమేష్ బాబులు మాట్లాడారు. తర్వాత ఎమ్మెల్యే గంగుల నాని, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సుజాత బృందం చేతులమీదుగా దాత మనోహర్‌ను సన్మానించారు. తదనంతరం ఎమ్మెల్యే గంగులనానిని డాక్టర్ల బృందం, ఆసుపత్రి అధికార సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు ,మున్సిపల్ ఏఈ సురేంద్ర ,రాష్ట్ర ఎన్జీవో సంఘం నాయకులు వంగల దస్తగిరి రెడ్డి, వైసిపి నాయకులు గంగుల రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గోనెగండ్లలో ఘనంగా బీవీ జయంతి వేడుకలు



మాజీ మంత్రి బీవీ చిత్ర పటానికి పూల వేసి నివాళిఅర్పిస్తున్న దృశ్యం

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గోనెగండ్లలో దివంగత నేత మాజీ మంత్రి బీవీ మోహన్రెడ్డి 75వ జయంతి వేడుకలు గురువారం మండలటీడీపీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి పూల వేసి నివాళ్లు అర్పించారు. టీడీపీ నాయకులు మండల కన్వీనర్ నజీరాసాహెబ్, బేతాలబేసాబ్, రమేష్నాయుడు,తిరుపతయ్యనాయడు, సూరహమ్మద్,భారతం రహంతుల్ల కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీవీ మోహన్రెడ్డి ఎమ్మిగనూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడ్డాడని అన్నారు. ఎమ్మిగనూరు అభివృద్ధికి ఎంజీ సోమప్ప తరువాత అంత పాటు పడిన వ్యక్తి ఒక్క మోహన్రెడ్డి మాత్రమే నని వారు అన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి యందు రోగులకు పాలు బ్రెడ్లు పంపిణీ చేశారు.పక్రుద్దీన్, అడ్వకేట్ చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, మదీనా, రంగస్వామినాయుడు, శ్రీధర్, డాక్టర్ వి ఉన్నల, అబ్దుల్, చాంద్, పాల్గొన్నారు.

**పెద్దనేలటూరులో :** మండల పరధిలోని పెద్దనేలటూరు గ్రామంలో మాజీ మంత్రి దివంగత నేత బీమీ మోహన్రెడ్డి 75వ జయంతి వేడుకలను మనంగా జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళిఅర్పించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బసవరాజీస్వామి,శేషప్పనాయుడు,వీరన్నగౌడు, రామాంజినేయులు,గోపాల్, చిన్ననేలటూర్ నాగన్న, బాజ, గొల్లరాముడు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## సామాజిక సాధికార యాత్రను విజయవంతం చేయండి..ఎమ్మెల్యే గంగుల నాని

**జగనన్న గృహాలను ప్రారంభించిన గంగుల నాని**

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :**ఈనెల7న ఆళ్లగడ్డలో జరిగే సామాజిక సాధికార యాత్ర బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి పిలుపునిచ్చారు.అనంతరంగురువారం చాగలమర్రి పట్టణంలోని కూలూరు రస్తాలో గల జగనన్న లేఔట్లలో మహబూబ్ బాషా అలియాస్ భారిక్ ఛామల్ నూతనంగా నిర్మించిన గృహాన్ని ఆయన ప్రారంభించారు .అనంతరం చాగలమరి పట్టణ వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగనన్న లేఔట్లలో గృహ నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు . నియోజకవర్గంలో కేసీ కాలువ 16వ బ్లాక్ నుండి



జగనన్న గృహమును ప్రారంభిస్తున్న గంగుల

27వ బ్లాక్ వరకు రైతులు అధిక సంఖ్యలో పంటలు సాగు చేశారన్నారు. పంటలను సాగుచేసిన రైతులను ఆదుకునేందుకు వారబంది ప్రకా రము నీటిని విడుదల చేయడం జరుగుతుం దన్నారు. నియోజకవర్గంలో వర్షాలు లేక పంటలు ఎండిపోతున్నాయని ఈ విషయా న్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నియోజకవర్గంలోని అన్ని మండలాలు కరువు మండలాలుగా ప్రకటించేలాకృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంగంగుల కుటుంబం ద్వారానే అభివృద్ధి చెందిందని అందరికి తెలుసని కానీ ప్రతిపక్ష నాయకులకు అది కనబడడం లేదా అని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జే సి ఎస్ జిల్లా కోఆర్డినేటర్ షేక్ బాబులాల్, మండల కన్వీనర్ కుమార్ రెడ్డి,ఉపమండలఅధ్యక్షుడు ముల్లా రఫీ,జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గణేష్ రెడ్డి, మార్కెట్‌యార్డ్‌డైరెక్టర్ ముల్లాజాబీర్, వైసిపి నాయకులు వెంకటరమణ, ముల్లా ఖాదర్బాషా, ఇబ్రహీం, వార్డు సభ్యులు బ్రాందీన్, పెయింటర్ షరీఫ్, హౌసింగ్ ఏఈ షఫీవుల్లా, లడ్డు భాష, బబ్లు, ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ సర్వేయర్‌గా నాగేంద్ర బాధ్యతలు



నాగేంద్ర పట్టణ సర్వేయర్

**ఎమ్మిగనూరు, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు పట్టణ మునిసిపల్ సర్వేయర్‌గా డి.నాగేంద్ర బాధ్యతలు స్వీకరించారు. గోనెగండ్ల మండల సర్వేయర్‌గా పని చేస్తున్న ఆయన్ను రెండేళ్ల పాటు పట్టణ సర్వేయర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. చాలా ఏళ్ళుగా మునిసిపల్ సర్వేయర్ పోస్ట్ ఖాళీగా ఉంది. రీసర్వే ఉండటంతో ఎట్టకేలకు పట్టణ సర్వేయర్‌ను నియమించడంతో ఇకపై పట్టణ పరిధిలోని స్థలాల సర్వేల కోసం మండల రెవెన్యూ సర్వేయర్ చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు.

## గ్రామానికి మంచి పేరు తీసుకురావాలి..జడ్పిటిసి



**పాములపాడు, మేజర్ న్యూస్ :** పాములపాడు మండల పరిధిలోని తుమ్మలూరు గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు స్కిప్పింగ్‌లో రాష్ట్రస్థాయికి ఎన్నిక అయినటువంటి క్రీడా విద్యార్థులకు జడ్పిటిసి జ్యోతి రామలింగేశ్వర్ రెడ్డిలు టీ షర్టు బహుకరించారు. సందర్భంగా మండల అధ్యక్షుడురామలింగేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులు మరింతగా రాణించాలని వారిలోని నైపుణ్యాలను వెలికి తీయాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుమ్మలూరు గ్రామ సర్పంచ్ వనమాల ప్రసాద్ రావు వెంకటేశ్వర్ రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## టీడీపీ పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం - మాజీ ఎమ్మెల్యే బీసీ



గజమాలతో స్వాగతం పలుకుతున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** టీడీపీ పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం రెండింటిని సమానంగా తీసుకెళ్లడం జరిగిందని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. గురువారంనాడు బాబు షూరిటీ భ విష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా బనగానపల్లె మండల పరిధిలోని పసుపల గ్రామంలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు గ్రామానికి చేరుకోగానే గ్రామంలోని టీడీపీ నాయకులు , కార్యకర్తలు అధిక సంఖ్య



ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీసీ

లో హాజరై వారిని పూలమాలలతో సత్కరించి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నాడు పాదయాత్రలో ఇచ్చిన హామీలను గాలికొదిలేశారని చెప్పిన నవరత్న సంక్షేమ పథకాలకు కోతలు విధిస్తూ ప్రజలకు సంక్షేమ పథకాలు అందకుండా చేస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో నిత్యావసర సరుకులు పెరిగిపోయి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని మహిళలకు రక్షణ లేకుండా పోయిందని వర్షాలు కురవక రైతులు ఇబ్బంది పడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు. తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తే అమ్మకు వందనం పథకం ద్వార ప్రతి ఇంటిలో ఎంత మంది విద్యార్థులుంటే అంత మందికి 15వేల రూపాయల చొప్పున అందించడం జరుగుతుందని రైతులకు ప్రతి సంవత్సరం 20వేల రూపాయల పెట్టుబడి సహాయం అందిస్తామని సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్‌లతో పాటు మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణాన్ని కూడా సులభతరం చేస్తామని ఆయన తెలిపారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిని చేసుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దరాజుపాలెం భూషన్న, పసుపల బాలనాయుడు, చిన్నస్వామి నాయక్ , పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వర రెడ్డి, కామేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి బేస్ బాల్ పోటీలకు గోనెగండ్ల విద్యార్థినీ ఎంపిక



బేస్ బాల్ క్రీడలకు ఎంపికైన రాజేశ్వరి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** జాతీయ స్థాయి సీనియర్ బేస్బాల్ పోటీలకు గోనెగండ్ల విద్యార్థిని గొల్ల రాజేశ్వరి ఎంపికయ్యారు. ఈనెల 1వ తేదిన నెల్లూరులో ఈ ఎంపిక జరిగింది. ఎంపికకు జరిగిన పోటీలలో గొల్ల రాజేశ్వరి తమ ప్రతిభను కనపరచడంతో జాతీయ పోటీలకు ఎంపిక చేశారు. రాజేశ్వరి గోనెగండ్లలోని కేజీబీవీ పాఠశాలలో విద్యనభ్యసిస్తుంది. ఈ నెల పంజాబ్లో జాతీయ స్థాయి సీనియర్ బేస్బాల్ క్రీడలు జరనున్నాయి. జాతీయ స్థాయి పోటీలకు రాజేశ్వరి ఎంపిక కావడం పట్ల కేజీబీవీ పాఠశాల ఎన్వో విద్యావతి, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## ప్రజల గుండెల్లో చెరగని ముద్ర బీవీ.మోహన్ రెడ్డి

- **ఎంతో మందికి రాజకీయ గురువు మా తండ్రి బీవీనే**
- **ఎమ్మిగనూరు రూపురేఖలను మార్చేశారు**
- **బీవీ ఆశయాలతో ముందుకు పోతాం ..**
- **మాజీ మంత్రి బీవీ. మోహన్ రెడ్డి జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే బీవీ**

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఒక సామాన్య కుటుంబం నుండి ఎన్టీఆర్ కు అత్యంత స్నేహితుడుగా ఉంటూ, ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా, బడుగు బలహీన వర్గాల ప్రజల గుండెల్లో ఎన్నటికీ చెరగని ముద్ర దివంగత నేత నా తండ్రి బీవీ. మోహన్ రెడ్డి అని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర రెడ్డి పేర్కొన్నారు. గురువారం మాజీ మంత్రి బీవీ. మోహన్ రెడ్డి జయంతి వేడుకలు సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బివి జయంతి సభలో మాట్లాడుతూ.. ఎమ్మిగనూరు నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించి, ఎమ్మిగనూరు రూపురేఖలనే మార్చే సిన ఘనత బీవీకి దక్కిందన్నారు. ఎందరికో బి.వి. రాజకీయగురువుగా నిలిచారని గుర్తు చేశారు. ఆయన నియోజకవర్గంలో ప్రతి పేరు 'పేరునా పిలిచి దగ్గరికి తీసుకునే వ్యక్తిత్వం బీవీ సొంతమన్నారు. జిల్లా పశ్చిమ ప్రాంతం లో గురు రాఘవేంద్ర ప్రాజె క్టును ఏర్పాటు చేసి రైతాంగాన్ని ఆదుకున్నారని, ప్రతి పల్లెకు రహ దారులు, బస్సు సౌకర్యాలు, ప్రతి ఒక్కరికి నివాస స్థలాలు, ఇళ్లు నిర్మించి ఇచ్చిన ఘనత బి.వికీ దక్కిందన్నారు.మైనారిటీలకు, సగరులకు ప్రత్యేక కాలనీలు, ప్రతి పేదవాడికి ఇంటి పట్టాలు పంపిణీ చేసిన మహామనిషి బినికే అన్నారు.ఆఖరికి బీవీ మోహన్ రెడ్డి ఎమ్మిగనూరు ప్రజల గురించి మాట్లాడి మరణించారని ఆయన గుర్తు చేశారు. ఆయన ఆశలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ ముందుకు పోవాలని బీవీ పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయుడును జైల్లో పెట్టి ఎన్నికలకు పోవాలని చూసిందని చంద్రబాబు బయటికి వచ్చిన తర్వాత వైసిపి నాయకుల్లో గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని పేర్కొన్నారు. నిరంకుశ పాలనకు గుణపాఠం చెప్పేందుకుప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని తెలిపారు. త్వరలో జరిగే ఎన్నికల్లో ప్రతి టిడిపి నాయకులు కార్యకర్తలు పార్టీ గెలుపు లక్ష్యంగా ముందుకు దూసుకు వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. సమయం ఆసన్నమైందని అందరు కలిసికట్టుగా తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన కోరారు. ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ టీడీపీ నాయకులు కార్యకర్తలు ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



బీవీ జయంతి సభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీవీ

## రావూస్ కళాశాలలో ఆఫ్ క్యాంపస్‌లో 21మంది ఎంపిక



విద్యార్థులను సన్మానిస్తున్న రావూస్ సిబ్బంది

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు పట్టణంలోని రావుస్ డిగ్రీ కళాశాలలో పరిసర ప్రాంతాల నిరుద్యోగులందరికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో హెట్రో డ్రగ్స్‌ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారి చేత ఆఫ్ క్యాంపస్ డ్రైవ్ నియామకాలు జరిగాయని రావుస్ కళాశాల సీఈఓ తిరుమలరెడ్డి తెలిపారు. ఈ నియామక ప్రక్రియలో సుమారు 87 మంది నిరుద్యోగ యువతీ యువకులు హాజరు కాగా ఇందులో హెట్రో‌డ్రగ్స్ కంపెనీకి 21 మంది ఎంపిక కావడం సంతోషాన్ని వ్యక్తం చేశారు. తర్వాత హెట్రో డ్రగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారి హెచ్‌ఆర్ల ను రావుస్ కళాశాల యాజమాన్యం సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రావూస్ కళాశాల సీఈవో తిరుమలరెడ్డి కళాశాల ప్రిన్సిపల్ ప్రకాష్, వైస్ ప్రిన్సిపల్‌ఇర్ఫాన్, నోడల్ ఆఫీసర్ రాఘవేంద్ర,తదితర అధ్యాపక బృందం మరియువిద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైన డిపాల్ విద్యార్థిని



పోటీలకు ఎంపికైన మమతను అభినందిస్తున్న ఫాదర్ జైసన్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ అండర్ 17 విభాగంలో రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు డిఫాల్ పాఠశాల విద్యార్థిని పి.మమత ఎంపికైనట్లు డిపాల్ పాఠశాల ఫాదర్ జైసన్ తెలిపారు. ఈ సందర్భంగా ఫాదర్ జైసన్ మాట్లాడుతూ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 17 విభాగంలో జరిగి జిల్లా స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపరచి రాష్ట్రస్థాయికి ఎంపికైందని అన్నారు. ఈనెల 4 నుంచి 6వ తేది వరు ఒంగోల్‌లో జరిగే రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ ఛాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొంటుదని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన మమతను జైసన్ ఫాదర్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు అభినందించారు. రాష్ట్ర స్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎదగాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## షిరిడి సాయిబాబా ఆలయ నిర్మాణం కొరకు రూ.2లక్షలు విరాళం



విరాళం అందిస్తున్న విజయ్‌భట్, కుటుంబ సభ్యులు

**డోన్, మేజర్‌న్యూస్ః** పట్టణ సమీపంలోని 44వ నెంబర్ జాతీయ రహదారి పక్కన, డోన్ రూరల్ పోలీసుస్టేషన్ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి షిరిడి సాయిబాబా ఆలయ నిర్మాణం కొరకు నంద్యాల జిల్లా టిడిపి అధికార ప్రతినిధి విజయ్‌భట్, ఆయన కుటుంబ సభ్యులు గురువారం రూ.2లక్షలను ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ సాయిబాబా ఆలయ నిర్మాణం కొరకు విరాళం అందించిన విజయ్‌భట్ కుటుంబానికి బాబా ఆశీస్సులు ఉండాలని స్వామి వారిని ప్రార్థించారు. ఈ కార్యక్ర మంలో కమిటీ సభ్యులు పార్థసారధి, కొండా సురేష్, శ్రీరాములు, ఆలా రమణ, రామచంద్ర రావు, బాబా భక్తులు పాల్గొన్నారు.

## చంద్రబాబుపై మద్యం కేసు దుర్మార్గం



మాట్లాడుతున్న ప్రజావైద్యశాల మల్లికార్జున

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ః** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబునాయుడిపై, కొల్లు రవీంద్రలపై తప్పుడు కేసు నమోదు చేయడం దుర్మార్గం అని నంద్యాల జిల్లా టిడిపి బీసిసెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల మల్లికార్జున అన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక టిడిపి కార్యాలయం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాలుగా కల్తీ, నాసిరకమైన మద్యం విక్రయిస్తూ లక్షల కోట్లు దోచుకున్న సిఎం జగన్, చంద్రబాబు హయాంలో మద్య కుంభకోణం జరిగిందంటూ కేసు పెట్టడ దుర్మార్గమన్నారు. చంద్రబాబు, కొల్లు రవీంద్రలపై తప్పుడు కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వరుసగా చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురిచేయడాన్ని దారుణమని, మద్యంలో దోచుకున్నదెవ్వరో చిన్న పిల్లలను అడిగినా చెబుతారన్నారు. చంద్రబాబునాయుడు ఏదో చేశారంటూ కేసులు పెట్టడం జగన్ పైశాచికత్వానికి నిదర్శనం అన్నారు. నియోజకవర్గ టిడిపి బీసిసెల్ కమిటీ నాయకులు రంగయ్యగౌడ్, పట్టణ బీసి సెల్ ఉపాధ్యక్షులు ధను, పట్టణ తెలుగుయువత ప్రధాన కార్యదర్శి సిటికేబుల్ కిరణ్, పట్టణ బీసి సెల్ ప్రధాన కార్యదర్శి నీలంప్రభాకర్, ఐ టిడిపి మాబు, మెకానిక్ భాష, మురళీ, సత్యం, పాషా, తెలుగుయువత కమిటీ నాయకులు గుండాల జగన్, ప్రసాద్ పాల్గొన్నారు.

## బాధితులకు అండగా సిఎం రిలీఫ్ ఫండ్



బాధిత కుటుంబానికి చెక్‌ను అందిస్తున్న సర్పంచ్ కళ్యాణి

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ః** ఆపద సమయంలో బాదిత కుటుంబాన్ని ఆదుకోవడానికి విడుదల చేసే సిఎం రిలీఫ్ ఫండ్ బాదితులకు అండగా నిలుస్తుందని కన్నపకుంట గ్రామ సర్పంచ్ కళ్యాణి అన్నారు. గురువారం గ్రామానికి చెందిన ఆర్.లక్ష్మిదేవి బాదిత కుటుంబానికి విడుదలైన సిఎం రిలీఫ్ ఫండ్ రూ.45వేలను సర్పంచ్ కళ్యాణి ఇంటి దగ్గరకు వెళ్ళి చెక్‌ను అందజేశారు. వైయస్ఆర్ పార్టీ గ్రామ నాయకులు రామ్మోహన్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, గంగారం మధు, మద్దయ్య, చిన్నరంగులు, సంజీవ, రామక్క, గ్రామ ప్రజలు, బాదిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం జగన్ తాడేపల్లి ప్యాలెస్ వదిలి పొలంబాట పట్టాలి

**- అన్నదాత ఆత్మహత్యలు అన్ని ప్రభుత్వ హత్యలే..**
**- రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పాలకులకు కరువు కనిపించలేదా,**
**- కరువుపై ప్రభుత్వ చర్యలు శూన్యం**
**- వ్యవసాయ రుణాలను మాఫీ చేయాలి**
**- రాయలసీమ ప్రాంతాన్ని కేంద్ర ప్రభుత్వం కరువు ప్రాంతంగా ప్రకటించి ప్రత్యేక బడ్జెట్ విడుదల చేయాలి**
**- నంద్యాల డిసిసి అధ్యక్షులు జె.లక్ష్మీ నరసింహ యాదవ్**



మాట్లాడుతున్న నంద్యాల డి సి సి అధ్యక్షుడు లక్ష్మి నరసింహ యాదవ్

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** సీఎం జగన్ తాడేపల్లి ప్యాలెస్ వదిలి పొలం బాటపట్టాలని,అన్నదాత ఆత్మహత్యలు అన్ని ప్రభుత్వ హత్యలే అనినంద్యాల డిసిసి అధ్యక్షుడు లక్ష్మి నరసింహ యాదవ్ అన్నారు. గురువారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నంద్యాల పార్లమెంటు జిల్లా డిసిసి అధ్యక్షులు జంగిటి లక్ష్మీనరసింహ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కరువు విలయతాండవం చేస్తూంటే జగన్ ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం శోచనీయమని ప్రభుత్వం తక్షణమే రైతులకు నష్టపరిహారం లక్ష రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పలు జిల్లాలలో రాష్ట్రంలో వందలాది మందిరైతులుఆత్మహత్యలు చేసుకున్నారు ఇది చాలా బాధాకరం అన్నారు. రాష్ట్రంలో ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు ప్రభుత్వం ఎక్స్ గ్రేషియో కింద 25 లక్షల రూపాయలు ప్రభుత్వం చెల్లించి ఆ కుటుంబంలో ఒకరి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం లోని అన్ని జిల్లా లో పాలకులకు కరువు కనిపించలేక పోగా ,కరువు నివారణకుప్రభుత్వఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. 679 మండలాలకు గాను 400మండలాలు కరువు కోరల్లో చిక్కుకున్నాయని కానీ ప్రభుత్వ అధికారులు 103 మండలాలను ప్రకటించడం దారుణం అన్నారు. ఖరీఫ్ లో 40 శాతం సాగుభూమి సాగుకు నోచుకోలేదని, సాగుచేసిన 60 శాతం భూముల్లో నీరు లేక పంటలు ఎండిపోతున్నాయన్నారు. ఉపాధి లేక ప్రజలు వలసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కర్ణాటక ప్రభుత్వం సెప్టెంబర్ నెలలోనే కరువు మండలాలుగా ప్రకటించింది. కానీ ఏపీ ప్రభుత్వం కరువు కోరల్లో 400 మండలాలుఉన్నకొన్ని మండలాలను మాత్రమే కరువు మండలాల ప్రకటించడం కళ్ళుండి కళ్ళులేని కభోధి లా ప్రభుత్వం వ్యవహరిస్తుందనన్నారు. వెంటనే మిగిలిన మండలాలను కరువు మండలాలను ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రత్యామ్నయ పంటల ప్రణాళికను అమలు చేయాలని విద్యుత్ కోతలు నివారించాలని,ఉపాధి పనులు వెంటనే ప్రారంభించి వలసలు నివారించాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగంతో అనుసంధానం చేయాలని వ్యవసాయ రుణాలను మాఫీ చేయాలని, కొత్త వ్యవసాయ రుణాలు ఇవ్వాలని లక్ష్మీ నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమములో నంద్యాల పట్టణ అధ్యక్షుడు దాసరి చింతలయ్య,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతలమోహన్ రావు, డిసిసి వైస్ ప్రెసిడెంట్ బాలస్వామి,రాష్ట్ర స్పోకెస్ పర్సన్ వాసు,ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు నాగలింగం నియోజకవర్గం కోఆర్డినేషన్ సభ్యులు సాంబశివుడు నంద్యాల పట్టణ ఉపాధ్యక్షులు ఆనంద్ రావు జిల్లా కార్యదర్శి రఫీ మనపాటి శ్రీనివాస్ గౌడ్ మధు ఆదం తదితరులు పాల్గొన్నారు.

## మంచి పనులు చేస్తే అడ్డుపడతారా..భూమా కిషోర్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న భూమా కిషోర్ రెడ్డి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ నియోజకవర్గంలో తాను మంచి పనులు చేస్తుంటే ఎమ్మెల్యే, వైకాపా నాయకులు అడ్డుపడుతున్నారని తాలూకా బిజెపి బాధ్యులు భూమా కిషోర్ రెడ్డి ఆరోపించారు. గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదిరోజులుగా ఆళ్లగడ్డలో జరుగుతున్న సంఘటనలు చూస్తుంటే మంచి పనులు చేసేందుకు తాను వెళితే వైకాపా నాయకులు అడ్డుపడుతున్నానన్నారు. బుధవారం రాత్రి చాగలమర్రి మండలం డి.కొత్తపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో తాను సొంత నిధులతో మంచినీటి బోర్ వేయించేందుకు బోర్ బండిని పంపిస్తే వైకాపా నాయకులు అడ్డుపడడం తగదన్నారు. తన దృష్టికి ఆ కాలనీ వాసులు పాత బోరు ఉందని అది పనిచేయడం లేదని మరమ్మత్తులు చేయించాలని తన దృష్టికితీసుకొని రావడం జరిగింది అన్నారు. నేను తయారు చేయిస్తానని వారికి హామీ ఇచ్చానని అది మీడియాలో మూడు రోజుల కిందటే రావడం జరిగిందన్నారు. ఆ రోజు నుండి నీవు ఏమి చేసావు అని ఆయన ఎమ్మెల్యేను ప్రశ్నించారు. ఆ కాలనీవాసులు నీటి కోసం ఎన్నో రోజులుగా చూస్తున్నారని వారి నోటికాడి నీళ్లు తీసివేశావని భూమా కిషోర్ రెడ్డి విమర్శించారు. మంచి పనులు చేస్తుంటే అడ్డుకోవడం సరికాదన్నారు ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎస్పీవై రెడ్డి ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఎన్నో బోర్లు వేయించాలని, ఆనాడు లేని రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ ఇప్పుడు నేను బోరు వేయిస్తే వచ్చాయా అని ఆయన ప్రశ్నించా రు. నేను కండ్లు ఎర్ర చేస్తే భూమా కిషోర్ రెడ్డి తిరగలేడని ఎమ్మెల్యే అన్నారని, భూమా వాళ్లు కన్నెర చేస్తే ఏమవుతారో మీ నాన్నను అడగమని ఆయన ఎద్దేవా చేశారు. అభివృద్ధి చేస్తే స్వాగతించాలి కానీ నేను చేయలేదు కదా అని మీరు చేయకూడదని అడ్డుపడడం ఎంతవరకు సబబన్నారు. వెంటనే ఎస్సీ కాలనీలో బోరు వేయించాలని మీరు వేయించిన పక్షంలో నేను అక్కడ బోరువేస్తానని భూమ కిషోర్ రెడ్డి స్పష్టం చేశారు. ఎన్ని కేసులు పెట్టుకున్నా భయపడే ప్రసక్తే లేదన్నారు. త్వరలో ప్రజలు మీకు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని భూమా కిషోర్ రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో నాయకులు సింగం భరత్ రెడ్డి, నాగిరెడ్డి పల్లె శివశంకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## నాణ్యతతో కూడిన ఆభరణాలకు కేరాఫ్ పిఎంజె జ్యూవెలర్స్

**- నంద్యాల జిల్లా ప్రజల మనస్సు దోచుకున్న పీఎంజే**
**- లక్కీ డిప్‌లో విజేతకు రూ.1.50లక్షల బంగారు ఆభరణం**
**- డిప్ విజేత షఫీ**



లక్కీడిప్ విజేతకు బంగారు ఆభరణాన్ని అందజేస్తున్న పిఎంజే జ్యువెల్స్ సిబ్బంది



విజేతలకు అందజేసిన బంగారు ఆభరణం

**నంద్యాల, మేజర్‌న్యూస్ః** దక్షిణ భారతదేశంలో పేరుగాంచిన పీఎంజె జ్యూవెలర్స్ నాణ్యత కలిగిన ఆభరణాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని యాజమాన్యం పేర్కొంది. నంద్యాల పట్టణం పద్మావతినగర్‌లో గత నెల 28వ తేదీన పీఎంజె లాంఛనంగా ప్రారంభం చేశారు. నంద్యాల జిల్లా కావడంతో మాల్స్ సంస్కృతి మొదలైంది. పెద్ద పెద్ద పట్టణాలకు పరిమితమైన పీఎంజె జ్యూవెలర్స్ నంద్యాల జిల్లాలోని ఆభరణాల ప్రియులు ఆధరిస్తున్నారు. మంచి నాణ్యత కలిగిన డైమండ్స్, బంగారు ఆభరణాలు ప్రజల అభిరుచికి తగ్గట్టుగా ఉండడంతో అధిక సంఖ్యలో ప్రజలు ఆభరణాలపై మక్కువ చూపుతున్నారు. మహిళలకు ఆశించిన డిజైన్‌లలో ఆభరణాలు లభించడంతో వారికి తగ్గట్టుగా వివిధ మోడల్స్ అందుబాటులోకి తీసుకువచ్చారు. మూడు రోజులు దుకాణంలో కొనుగోలు చేసిన వారికి లక్కీ డిప్ కూపన్లు పంపిణీ చేశారు. కూపన్లు ఉన్నవారికి పీఎంజె జ్యూవెలర్స్‌లో లక్కీడిప్ అందరి సమక్షంలో తీశారు. అంతకు ముందు కస్టమర్లు దేవుళ్లుగా భావిస్తూ జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం లక్కీ డిప్‌లో కె.ఎస్ షఫీ అనే కస్టమర్‌కు డిప్‌లో బహుమతి గెలుపొందారు. విజేతకు రూ.1.50లక్షలు విలువ చేసే డైమండ్ ఆభరణం అందజేశారు. ఈ సందర్భంగా బిజినెస్ హెడ్ కర్నాటి రామ్‌రెడ్డి మాట్లాడుతూ నంద్యాలలో పీఎంజె జ్యూవెలర్స్ ఏర్పాటు చేసిన కొద్ది రోజుల్లోనే మంచి పేరు వచ్చిందని అన్నారు. ప్రజలందరికీ పేరు పేరున ధన్యవాదములు తెలిపారు. ఒకేసారి పెద్ద మొత్తంలో డబ్బు పెట్టి కొనలేని వారికోసం నెలవారి స్కీం సౌకర్యం ఉందని అన్నారు. ఈ సందర్భంగా లక్కీ డిప్‌లో బహుమతి పొందిన కె.ఎస్ షఫీ మాట్లాడుతూ చూసిపోదామని వచ్చి నచ్చిన మోడల్స్ దొరకడం ఒక సంతోషం అయితే జీవితంలో మొదటిసారి లక్కీడిప్‌లో బహుమతి రావడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్స్ షేక్‌షావలి, పురందర్, ఆపరేషన్ మేనేజర్ వీరాచారి అశోక్, చిద్విలాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూర్య

శుక్రవారం | 03 నవంబర్ 2023

పేదవాడి ఆరోగ్యంపై వైఎస్సార్సీపీ

# ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోంది

– ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి పేదవాడి ఆరోగ్యంపై చిత్తశుద్ధితో పనిచేస్తుందని నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్రా రెడ్డి పేర్కొన్నారు. గురువారం నంద్యాల పట్టణంలోని వైయస్ఆర్ నగర్‌లో రూ.కోటి 25లక్షలతో అన్ని హంగులతో నూతనంగా నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్‌లలో స్థానిక కౌన్సిలర్ తూర్పునాటి సావిత్రమ్మ, వార్డు ఇంచార్జ్ రమణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో స్పెషలిస్ట్ డాక్టర్లు హాజరై పేద ప్రజల యొక్క ఆరోగ్య రక్షణకు బీపి, షుగర్, ఈసీజి, కంటి పరీక్షలు, దంత పరీక్షలు తదితర రోగాలకు వివిధ రకాల పరీక్షలను నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను, కంటి అద్దాలను అలాగే ఆపరేషన్లు అవసరమైన వారికి సంబంధిత ఆసుపత్రులకు రెఫర్ చేయడం జరుగుతుంద న్నారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో పేద ప్రజలు పాల్గొని తమ ఆరోగ్యాన్ని బాగు చేసుకునేందుకు వివిధ వైద్య పరీక్షలు చేయించు



ఆరోగ్య సురక్షలో మందులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి



జగనన్న ఆరోగ్య సురక్ష పుస్తకాన్ని అందజేస్తున్న దృశ్యం

కున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని చిత్తశుద్ధితో ప్రతి ఒక్కరి ఆరోగ్యమే లక్ష్యంగా వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఖరీదైన వైద్యం చేయించుకోలేని పేదలు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని, రాష్ట్రంలోని ప్రతి పేదవాని ఆరోగ్యమే తమ లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్షను ఏర్పాటు చేసి ప్రజల వద్దకే కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందజేస్తూ ఉచితంగా మందులను, ఆపరేషన్ల ను నిర్వహించడం మరెక్కడా జరుగలేదన్నారు. ఇటువంటి చిత్తశుద్ధి కలిగిన ముఖ్యమంత్రిని, వైయస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించి, ఆశీర్వదించాలని కోరారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను పేద ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, ఆప్కో డైరెక్టర్ సుబ్బ రాయుడు, వైయస్ఆర్‌సిపి నాయకులు, సాయిరాం రెడ్డి, జయప్రకాష్, సచివాలయ ఉద్యోగులు, స్పెషలిస్టు వైద్యులు, అర్బన్ హెల్త్‌సెంటర్ వైద్యులు, ఆశా వర్కర్లు, వాలంటీర్లు, అంగన్‌వాడి వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

**మంత్రాలయం రూరల్, మేజర్‌న్యూస్ :** గ్రామాల అభివృద్ధే వైసీపీప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని సుంకేశ్వరి గ్రామంలో ఎంపి నిధుల కింద రూ.20లక్షల వ్యయంతో నూతనంగానిర్మించిన క మ్యూనిటీహాలు నిర్మాణానికి టీటీడీ పాలక మండలిసభ్యులు సీతారామిరెడ్డితో కలిసి ప్రారంభించారు. ముందుగా ప్రారంభోత్సవ కార్యక్ర మానికి గ్రామానికి విచ్చేసిన రెడ్డి సోదరులకు వైసీపీ మండలఅధ్యక్షుడు భీమ్‌రెడ్డి, కన్వీనర్ విశ్వనాథ్ రెడ్డిలకు సర్పంచు ముక్కరన్నలు శాలువలు కప్పి స్వాగతం పలికారు. అనంతరం వారిని ఎద్దుల బండిపై ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ కిరణ్, డిఆర్‌డిఏ ఆశ్వార్థమా, ఏడిఏ నరసింహులు, మంత్రాలయం సర్పంచు భీమయ్య, గ్రామ వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న రాంపురం రెడ్డి సోదరులు

## గ్రామ సర్వేయర్లకు కిట్లు పంపిణీ



సర్వేయర్లకు కిట్లను అందజేస్తున్న డిప్యూటీ తహశీల్దార్

**మంత్రాలయం రూరల్, మేజర్‌న్యూస్ :** మంత్రాలయం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో గ్రామ సర్వేయర్లకు రీసర్వే సందర్భంగా ప్రభుత్వం మంజూరు సర్వేయర్ల కిట్లను డిప్యూటీ తహశీల్దార్ రాఘవేంద్ర, ఎలెక్షన్ డిప్యూటీ తహశీల్దార్ శశిధర్, మండల సర్వేయర్ వాహీద్‌లు కలిసి గురువారం సర్వే కిట్లను పంపిణీ చేశారు. ఈ కిట్లలో బ్యాగులు, వాటర్ బాటిల్, మెడికల్ కిట్స్, పేపర్ బండల్స్, సర్వేయర్లకు సంబంధించిన సామాగ్రి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాలపల్లె సర్వేయర్ తిమ్మేష్, నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో చిప్పగిరి జడ్పిటిసి

**చిప్పగిరి, మేజర్‌న్యూస్ :** ఆలూరు మండలం పెద్దహోతూరు గ్రామానికి చెందిన వడ్డే ఎర్రిస్వామి కుమారుడు రాజశేఖర్ వివాహ వేడుకల్లో చిప్పగిరి జడ్పిటిసి విరుపాక్షి పాల్గొని వధూ వరులను ఆశీర్వదించారు. వారు మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకంతో రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో గడుపుతున్నారని ప్రతి ఇంటికి వెళ్లి వారికి వైద్య పరిక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందిస్తున్నారని అలాగే పేద తరగతికి చెందిన వధూవరులలో ఆడపిల్ల కుటుంబానికి లక్ష రూపాయలు అందించేలా కళ్యాణలక్ష్మి పతకాన్ని రూపొందించారని అన్నారు.అంతకుముందు చిప్పగిరిలో ఆస్పరి పట్టణ వైసిపి యువ నాయకులు మసాల ప్రకాష్ కుమారుడి పుట్టిన రోజు వేడుకలను జడ్పిటిసి విరుపాక్షి ఇంట్లో నిర్వహించారు.కార్యక్రమంలో నాయకులు ఓబులేసు,లోక్‌నాథ్,నాగప్ప, చంద్ర,మల్లికార్జునలు పాల్గొన్నారు.



వధూవరులతో చిప్పగిరి జడ్పిటిసి విరుపాక్షి.

## ధర్మకర్తమండలి నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్:** కర్నూలులోని వన్‌టౌన్‌లో ఉన్న రాంబొట్ల దేవాలయంకు ధర్మకర్త మండలి నియామకానికి దరఖాస్తలను ఆహ్వానిస్తున్నామని దేవాదాయ,ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ ఎం.రామాంజనేయులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ధర్మకర్త మండలి నియామకంకు సంబంధించి దరఖాస్తులు సంబంధిత కార్యనిర్వహణాధికారి దగ్గర ఉన్నాయని, వాటిని పూర్తి చేసి సహాయ కమిషనర్ కార్యాలయానికి పంపించాలని పేర్కొన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను 23.11.2023లోపు అందించాలన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను నేరుగా కాని, రిజిస్టర్ పోస్టు ద్వారా గాని సహాయ కమిషనర్ దేవాదాయ, ధర్మాదాయ శాఖ కార్యాలయం, మద్దూరునగర్ అందజేయాలని పేర్కొన్నారు. అభ్యర్థుల దరఖాస్తులతోపాటు కులధృవీకరణ, ఆధార్ జిరాక్స్, రెండు పాస్‌పోర్టు సైజు ఫోటోలను అందజేయాలని తెలిపారు.

## వరి పంటలో పొలం బడి కార్యక్రమం

**నంద్యాల రూరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల మండలం అయ్యలూరు గ్రామంలో వరి పంటపై పొలం బడి కార్యక్రమాన్ని నిర్వహించామని మండల వ్యవసాయ అధికారి ప్రసాదరావు తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ అయ్యలూరు గ్రామంలో గ్రామ సభ నిర్వహించి పొలం బడి ద్వారా రైతులను తమంతట తామే నిర్ణయం తీసుకునే విధంగా చేయడమే కాకుండా రసాయన మందులు, పురుగు మందుల వాడకాన్ని తగ్గించడమే ధ్యేయమని అన్నారు. అదే విధంగా గ్రామంలోని వరి పంటలను సందర్శించి రైతులను గ్రూపులుగా విభజించి వరి పంటను నాశనం చేస్తున్న అల్లిక రెక్కల పురుగుల, సాలిడిలు, కందిరీగలు, అక్షింతల పురుగులను గుర్తించి పంట పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలిపామని అన్నారు. అదే విధంగా రైతులు పురుగు మందులు ఎక్కువగా పిచికారి చేయడం వల్ల నష్టం కలిగించే పురుగులతో పాటు మేలు చేసే పురుగులు చనిపోతాయని అన్నారు. కావున రసాయన పురుగు మందుల వాడకాన్ని తగ్గించాలని రైతులకు సూచించామని అన్నారు. వరి పంటలో కాండం తొలుచు పురుగు నివారణకు లింగాకర్షణకు బుట్టలు ఎలా ఉపయోగించాలో ప్రయోగాత్మక ప్లాంట్‌లో రైతులు అందకి చూపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు వివిఏలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారి

## క్యాన్సర్ వ్యాధులపై విద్యార్థినులకు అవగాహన



క్యాన్సర్ వ్యాధిపై మాట్లాడుతున్న డాక్టర్ సుస్మిత

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల నేషనల్ డిగ్రీ కళాశాలలో ఉదయానంద క్యాన్సర్ సెంటర్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు స్త్రీలలో వచ్చే వివిధ రకాల క్యాన్సర్ వ్యాధుల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు నేషనల్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎస్ ఇంతియాజ్ అహమ్మద్ తెలిపారు. గురువారం ఉదయానంద ఆసుపత్రి మెడికల్ అంకాలజిస్ట్ డాక్టర్ సుస్మిత విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ సాధారణంగా స్త్రీలకు రొమ్ము క్యాన్సర్, ఇతర క్యాన్సర్లు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ప్రస్తుతం అత్యాధునిక వైద్యం అందుబాటులో ఉన్నందున క్యాన్సర్ మహమ్మారికి భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. క్యాన్సర్ వ్యాధి ప్రారంభ దశలోనే గుర్తించినట్లయితే అత్యాధునిక వైద్య చికిత్స ద్వారా క్యాన్సర్‌ను పూర్తిగా నయం చేయవచ్చున్నారు. క్యాన్సర్ వ్యాధి వల్ల మరణించే వారిలో ఎక్కువ శాతం తొలి దశలో వ్యాధిని గుర్తించలేని వారు అన్నారు. 40సంవత్సరాలు వయస్సు దాటిన ప్రతి మహిళ క్రమం తప్పకుండా క్యాన్సర్ వ్యాధి స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. క్యాన్సర్ వ్యాధి వల్ల మరణాల రేటును తగ్గించడానికి కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హరిక్రిష్ణ, డిగ్రీ కళాశాల తరపున ప్రిన్సిపాల్ వేణుగోపాల్, మహిళా అధ్యాపకులు వైద్యులను సన్మానించారు.

## పెంచిన రూ.20ల వెల్ఫేర్ స్టాంపును తక్షణమే రద్దు చేయాలి

### – న్యాయవాదులపై దాడులను అరికట్టాలి

**పత్తికొండ టౌన్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ అనాలోచితంగా పెంచిన రూ.20ల వెల్ఫేర్ స్టాంపును తక్షణమే రద్దు చేయాలని బార్ అసోసియేషన్ కృష్ణయ్య, సీనియర్ న్యాయవాదులు మైరాముడు, ఎల్లారెడ్డిలు డిమాండ్ చేశారు. గురువారం నాలుగు స్తంభాల కూడలి వద్ద బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ అనాలోచిత నిర్ణయం వలన అక్టోబర్ నెల 5వ తేదిన రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి వివిద రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. ఇప్పటికే రూ.100ల స్టాంపు ఉందని, అదనంగా మరో రూ.20ల స్టాంపు తీసుకురావడం చాలా దుర్మార్గమన్నారు. బార్ కౌన్సిల్ అనాలోచిత నిర్ణయం వలన పరోక్షంగా భారం కక్షిదారులపై పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.20ల వెల్ఫేర్ స్టాంపును తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 35సంవత్సరాలు దాటిన న్యాయవాదులు రాష్ట్ర వ్యాప్తంగా లక్షల మంది ఉన్నారని, వారికి వెల్ఫేర్ ఫండ్ అవకాశం లేకుండాపోయిందని, అవకాశం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సురేష్ కుమార్, చంద్ర శేఖర్ నాయుడు, కాశీ విశ్వనాథ్, మధుబాబు, లక్ష్మన్న, మల్లికార్జున, రమేష్ బాబు, నరసింహయ్య, రఘు శేఖర్, కాంతరెడ్డి, మహేష్, పంపాపతి, వెంకటేశ్వర్లు, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.



రిలే నిరాహారదీక్షలు చేస్తున్న న్యాయవాదులు

# చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

- చిన్న కొట్టాల, పెద్ద కొట్టాల గ్రామాలలో బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ
- టిడిపి పాణ్యం ఇంచార్జీ మాజీ ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి



**కల్లూరు మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ పాణ్యం ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు. గురువారం కల్లూరు మండలం చిన్న కొట్టాల,పెద్ద కొట్టాల గ్రామాల లో మాజీ శాసనసభ్యురాలు గౌరు చరిత రెడ్డి ఆధ్వర్యంలో బాబు షఉరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యురాలు గౌరు చరిత రెడ్డి ఇంటింటికి వెళ్లి "భవిష్యత్తుకు గ్యారెంటీ" కరపత్రాలను పంపిణీ చేసి, రచ్చబండ కార్యక్రమం నిర్వహించి మినీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ పథకాల గురించి మరియు రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి జరగబోయే లబ్ధి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు డి రామాంజనేయులు, పెద్ద కొట్టాల రంగ రెడ్డి, మురళి రెడ్డి,ఖాసిం, హుస్సేన్, చిన్న కొట్టాల తలారి శ్రీనివాసులు, నాగరాజు,వెంకట స్వామి,మాజీ ఎంపీపీ వాకటి మాధవీ, మాదేష్, నంద్యాల పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు కే పార్వతమ్మ,కల్లూరు అర్బన్ నాయకులు పెద్దపాడు తిరుమలేశ్ రెడ్డి,పెద్ద బీచుపల్లి, చిన్న బీచుపల్లి,ధనుంజయ,నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు జవ్వాజి గంగాధర్ గౌడ్, పెద్దటేకురు తరుణ్ రెడ్డి,దూపాడు లోకేష్,బొల్లారం రమణ రెడ్డి,విజయ్, బస్తిపాడు రాజు,మాజీ ఎంపిటిసి శేఖర్ రెడ్డి, మధు,కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

### అసంపూర్తిగా ఉన్న తహశీల్దార్ కార్యాలయాన్ని
## పూర్తి చేయాలి



నూతన తహశీల్దార్ భవనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** అసంపూర్తిగా ఉన్న నంద్యాల నూతన తహశీల్దార్ భవనాన్ని మరమ్మతులు చేపట్టిన త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వెనుక భాగంలో నూతనంగా నిర్మించి అసంపూర్తిగా ఉన్న కార్యాలయ భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తున్న తహశీల్దార్ కార్యాలయంలో అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని పంచాయతీరాజ్ శాఖ ఎస్ఈని ఆదేశించారు. జిల్లా మినరల్ ఫండ్ కింద మంజూరైన రూ.25లక్షలతో అసంపూర్తి పనులను వెంటనే పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను సూచించారు. నిబంధనల ప్రకారం వెంటనే టెండర్లు ఖరారు చేసి పనులు అప్పగించాలని కలెక్టర్ ఆదేశించారు. నంద్యాల తహశీల్దార్ శ్రీనివాసులు పంచాయతీరాజ్ డీఈ, ఏఈలు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

### గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో
# ఎమ్మెల్యేకు బ్రహ్మరథం



ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

**గడివేముల, మేజర్‌న్యూస్ :** గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని కొరటమద్ది గ్రామ సచివాలయం పరిధిలో ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి పర్యటించగా ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి గడప గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ఏ కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరింది అనే వివరాలు తెలుసుకున్నారు. అంతే కాకుండా ఆయా కుటుంబాల్లో ఏయే సమస్యలు ఉన్నాయో అడిగి తెలుసుకుని అక్కడే ఉన్న అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించారు. నవరత్నాలను ప్రతి కుటుంబానికి అందిస్తున్నామని అన్నారు. అవ్వతాతలకు నెల నెలా పింఛన్ అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు నాగేశ్వర్‌రెడ్డి, కొరటమద్ది కృష్ణారెడ్డి, అయ్యపురెడ్డి, గడివేముల మండల వైసీపీ అధ్యక్షుడు శివరామిరెడ్డి, మండల వైసీపీ నాయకులు ఆనంద్‌రెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, కరిమెద్దెల పుల్లయ్య, దుర్వేసి రమేష్, పెసరవాయి ఎల్లారెడ్డి, అధికారులు, గ్రామ వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు మండలంలో టీడీపీకి షాక్
### ఇద్దరు టీడీపీ వార్డు మెంబర్లు వైసిపిలోకి



**కల్లూరు మేజర్ న్యూస్ :** కల్లూరు మండలం రేమదూరు గ్రామం నికి చెందిన ఇద్దరు టీడీపీ వార్డు మెంబర్లు సహా పది కుటుంబాలు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. గురు వారం పాణ్యం యువనేత కాటసాని శివ నరసింహ రెడ్డి ఆధ్వర్యం లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు ఈశ్వరయ్య, రేమదూరు వైఎస్సార్ సీపీ నాయకులు నారాయణరెడ్డి, తిరుమలేష్ పార్టీలో చేరిన వారు రామాంజనేయులు, సుదర్శన్, బాలన్న, మద్దిలేటి, సురేష్, రాజు, కుమార్, యుగంధర, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ ప్రభుత్వ న్యాయవాది స్వాములుకు ఘనంగా సన్మానం



**కర్నూల్ లీగల్ మేజర్ న్యూస్ :** కర్నూలు జిల్లా ఆరవ అదనపు కోర్టు మరియు ఎస్సీ ఎస్టీ ప్రత్యేక కోర్టు పి పి స్వాములు పదవీ కాలం పొడిగిస్తూ సంబం ధిత శాఖ నుండి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా గురువారం కర్నూలు కోర్టు ఆవరణలో న్యాయవాదులు స్వాములు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కు ఘనంగా సన్మానించారు వివరాల్లోకెళ్తే స్వాములు పదవీకాలం 3 సంవత్సరములు గత నెల అక్టోబర్ 30 తో ముగియడంతో ప్రభుత్వం నుండి మరో మూడు సంవత్సరాలు పదవి కాలాన్ని పొడిగిస్తూ ప్రభుత్వ నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ సందర్భంగా పిపీ స్వాములు మాట్లాడుతూ పదవి కాలం పొడగింపు సందర్భంగా మీరు చూపిస్తున్న అభిమానా నికి చాలా సంతోషిస్తున్ననాని ఈ అవకాశం కల్పించిన ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన యొక్క సేవలను గుర్తించి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి దృఢ నిశ్చయం తో సేవలందిస్తానన్నారు. న్యాయవాదులు మనోహర్, వెంకటేశ్వర్లు, సంజమ్మ, కాశీ విశ్వనాథ్, భరత్, విజయలక్ష్మి, గోవిందరాజులు, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 15న ప్రజా రక్షణభేరీని జయప్రదం చేయండి

**ఆదోని, మేజర్‌న్యూస్:** లౌకీక వాదం ప్రజాస్వామ్య పరిరక్షణ అసమానతలు లేని అభివృద్ధి కోసం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజారక్షణ బేరీ రాష్ట్ర బస్సు జాత ముగింపు సందర్భంగా నవంబర్ 15న విజయవాడలో జరిగే సభను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాధాకృష్ణ, పట్టణ కార్యదర్శి లక్ష్మన్న, పట్టణకార్యదర్శి వర్గ సభ్యుడు గోపాల్, తిప్పన్నలు పేర్కొన్నారు. గురువారం సీపీఎం కార్యాలయం సుందరయ్య భవన్‌లో వారు వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశంలో, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు కలవర పరుస్తున్నాయని వారు తెలిపారు. ఎవరో వచ్చి మనల్ని ఉద్ధరిస్తారని ఎదురు చూసేకన్న రాష్ట్ర భవిష్యత్తును సక్రమ మార్గాన్ని నడిపించడానికి ప్రజలందరూ ఐక్యంగా ఉధ్యమించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రాన్ని వీడగొట్టి 10ఏళ్లు పూర్తి కావస్తుందని, అప్పుడు మనకు అరచేతిలో స్వర్గం చూపించారు. కేంద్రంలోని బిజెపి నాయకులు ప్రత్యేక హోదా, పోలవరం, జాతీయ ప్రాజెక్టు, కడప ఉక్కు ఫ్యాక్టరీ, రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ, విద్యాసంస్థల ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ముక్కన్న, పట్టణ నాయకులు నాగరాజు, వెంకటేష్ పాల్గొన్నారు.

# బాబొస్తేనే బాగుపడతాం
### - మాజీ ఎమ్మెల్యే బుడ్డా

**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్ర రాష్ట్రంలో ప్రజలందరూ బాగుపడాలంటే తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వాలని శ్రీశైలం నియోజక వర్గం మాజీ శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని సంతజూటూరు గ్రామంలో ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బుడ్డా రాజశేఖర్‌రెడ్డి మాట్లా డుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు మెచ్చిన నచ్చిన పాలన అందించడం జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి కక్షపూరిత పరిపాలన అందిస్తుందని తెలిపారు. రాష్ట్రం బాగుపడాలన్నా నిరు ద్యోగ యువతకు ఉద్యోగాలు రావాలన్నా రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర రావాలన్నా చంద్రబాబు వల్ల మాత్రమే సాధ్యమవుతుందని తెలియ జేశారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ పరిపాలన రాక్షస పరిపాలన వలే జరుగుతుందన్నారు. సమన్వయ పాలన జరగాలంటే ఒక్క చంద్రబాబు వల్లే సాధ్యమవుతుందని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో బన్నూరు రామలింగా రెడ్డి, కంచెర్ల సురేష్‌రెడ్డి, నందిపాటి నరసింహారెడ్డి, ముమ్మడి నాగేంద్రారెడ్డి, ముమ్మడి కృష్ణారెడ్డి, పలుచాని మహేశ్వర్ రెడ్డి, పలుచాని పక్కిరెడ్డి, సర్పంచు ఎలగల రామచంద్రుడు, తిరుపాలు యాదవ్, నామ మధు, బుగ్గరాముడు, జాకీర్, చాంద్‌బాషా, ఐటీడీపీ రఫిల్, దేవలాపురం కృష్ణారెడ్డి, సర్పంచు పెద్దన్న, డిష్ రామలింగం, కురువ ప్రసాద్, వెంగల్‌రెడ్డి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



టీడీపీలో చేరిన సంతజూటూరు గ్రామ ప్రజలు



సమావేశంలో మాట్లాడుతున్న బుడ్డా రాజశేఖర్‌రెడ్డి

**టీడీపీలోకి భారీ చేరికలు**

మండలంలోని సంతజూటూరు గ్రామంలో అధికార వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలోకి శ్రీశైలం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్‌రెడ్డి సమక్ష్యంలో గురువారం గ్రామానికి చెందిన తిరుపాలు యాదవ్, చిన్నస్వామి, స్వీట్ రమేష్, దాసరి వెంకటేశ్వర్లు, దూదేకుల అలీసా, చెంచు శ్రీరాములు, చెంచు లింగన్న, మేదరి నరసప్ప, వెంకటయ్య, మేదరి రవి, మరి కొంత భారీ ఎత్తులో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి మాట్లా డుతూ రానున్నది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమని ప్రజలందరూ చంద్రన్న పాలన కోసం ఎదురు చూస్తున్నారని దీనికి నిదర్శనం ఇదేనని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం చేస్తున్న ఆగడాలను గమనిస్తున్న ఆంధ్ర రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెప్తారని తెలిపారు.

# యువత భవిష్యత్తు బాధ్యత తెదేపాది

**- కర్నూలు టిడిపి ఇంఛార్జీ టి.జి భరత్**



**కర్నూలు, మేజర్ న్యూస్ :** కర్నూల్లోని యువత భవిష్యత్తు బాధ్యత తెలుగు దేశంపార్టీ తీసుకుంటుందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని 13 వ వార్డు పరిధిలోని బంగారుపేటలో ఆయన బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిశారు. తెలుగుదేశం పార్టీ అధికా రంలోకి వస్తే ప్రజల సమస్యలన్నీ తీరుస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలపించాలని కోరారు. తమ పార్టీ ప్రకటించిన సంక్షేమ పథకాలతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. కర్నూల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కేవలం ప్రజాసేవ కోసమే తాను ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని చెప్పారు. తాను గెలిస్తే కర్నూ లుకు పరిశ్రమలు తీసుకొస్తానని హామీ ఇచ్చారు.టిడిపిని గెలిపిస్తే అభివృద్ధి ఉంటుం దన్నారు.యువత ఆలోచించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని చెప్పారు. కర్నూ లులో గత పదేళ్ల పాలన ఎలా ఉందో ప్రజలు ఆలోచించాలని కోరారు. ప్రజావేదిక సభలో స్థానిక సమ స్యలను ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో నేతలు శ్రీనివాస రెడ్డి, సురేష్, పురుషోత్తం, దాము, శేఖర్, భరత్, శివ, మధు, ఏళ్లు, జాన్, బజారి, శేఖర్, సాయి, మద్ది, ఖాదర్, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ నాయకుల పై కేసులు సిగ్గుచేటు

**– జే బ్రాండ్స్ మద్యంతో రాష్ట్రాన్ని లూటీ చేస్తున్న జగన్**
**– టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీటీనాయుడు**



నిరసన తెలుపుతున్న టీడీపీ నాయకులు

**కర్నూలు, మేజర్న్యూస్ ప్రతినిధి :** జగన్ జే బ్రాండ్స్ మద్యంతో రాష్ట్రాన్ని లూటీ చేస్తూ,దానిని ప్రశ్నించిన టీడీపీ నాయకులపై కేసులు పెట్టడం సిగ్గు చేటని తెలుగు దేశం జిల్లా కర్నూలు జిల్లా అధ్యక్షుడు బీటీనాయుడు అన్నారు. గురువారం నగరంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద కర్నూలు పార్లమెంటు బీసీ సెల్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర బీసీ సాధికార కమిటీ కన్వీనర్ వై.నాగేశ్వరరావుయాదవ్ లతో కలిసి పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడు తూ ఎటువంటి అవినీతిని నిరూపించకుండా చంద్రబాబుపై అక్రమ కేసు పెట్టి జైలుకు పంపి వైసీపీ ప్రభుత్వం పైశాచిక ఆనందం పొందిందన్నారు. అయితే తమ నాయకుడు కడిగిన ముత్యం లా బయటకు వస్తారన్నారు. చంద్రబాబుపై కొల్లు రవీంద్ర చేసిన వ్యాఖ్యలు హేయమన్నారు. రాష్ట్రాభివృద్ధిని వైసీపీ ప్రభుత్వం పక్కన పెట్టిందన్నారు. అంతా దోచుకోవడం.. దాచుకోవడమేన న్నారు. టీడీపీ నాయకులు సత్రం రామక్రిష్ణుడు, నంద్యాల నాగేంద్రకుమార్, సోమిశెట్టి నవీన్, బసీర్, రవికుమార్, తిరుపాల్బాబు, రాజుయాదవ్, మహేష్గౌడ్, పరమేష్, ఎల్లప్ప, బజారన్న, సుకన్య, విజయలక్ష్మి, చైతన్యగీత, హనుమంతరావుచౌదరి, గోవిందనాయుడు పాల్గొన్నారు.

# ప్రాంతీయ ముద్రణ కార్యాలయం పరిశీలన



పరిశీలిస్తున్న కలెక్టర్

**కర్నూలు, మేజర్న్యూస్ప్రతినిధి :** రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా గురువారం ప్రభుత్వ ప్రాంతీయ ముద్రణాలయాన్ని జిల్లా ఎస్పీజి.కృష్ణ కాంత్తో కలిసి జిల్లా కలెక్టర్ జి.సృజన పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రింటింగ్ ప్రెస్ భవనం, పైకప్పు స్టీలింగ్ స్థితిని చూసి మైనర్ రిపేర్లు చేయాల్సి ఉందని కలెక్టర్ గుర్తించారు. బ్యాలెట్ పేపర్లు ఇక్కడే ముద్రించాల్సి ఉన్నందున అన్ని విధాల తగు జాగ్రత్తలు తీసుకోవాల్సి అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇన్చార్జి డీఆర్వో మల్లికార్జునుడు, ఆర్అండ్బీ ఎస్ఈ నాగరాజు, కర్నూలు ఆర్డీవో హరిప్రసాద్, ప్రభుత్వ ప్రాంతీయ ముద్రణాలయ ఇన్చార్జి మేనేజర్ చంద్రశేఖర్, కర్నూలు అర్బన్ తహసీల్దార్ పాల్గొన్నారు.

# టూరిస్ట్ రెస్టారెంట్ పరిశీలన

**నంద్యాల కల్చరల్, మేజర్న్యూస్ :** నంద్యాల పట్టణ శివారులోని చిన్నచెరువు గట్టుపై టూరిస్ట్ రెస్టారెంట్లో వేగంగా జరుగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ పరిశీలించారు. గురువారం స్థానిక చిన్నచెరువు గట్టుపై టూరిస్ట్ రెస్టారెంట్ పట్టణ ప్రజలకు ఆహ్లాదాన్నిచ్చేలా అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు వేగంగా జరుగుతున అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించి గ్రీన్ కో అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. నంద్యాల పట్టణ ప్రజలకు ఆహ్లాదాన్నిచ్చే రీతిలో జరుగుతున్న అభివృద్ధి పనులను పూర్తిచేసి వారం రోజుల్లో ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని టూరిజం అధికారులను ఆదేశించారు. పెండింగ్లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. భవన పునర్నిర్మాణ పనులు, చిన్న పిల్లల ఆట వస్తువులకు సంబంధించిన పరికరాలు, అవుట్డోర్ జిమ్, ల్యాండ్ స్కేపింగ్, వాకింగ్ ట్రాక్, చెరువు చుట్టూ ప్రమాద నివారణ నిమిత్తం ఏర్పాటు చేసే ఐరన్ రక్షణ ఫెన్సింగ్ తదితర వాటిని పరిశీలించారు. చెరువులో బోటింగ్ చేసేందుకు ఉంచిన మోటార్ బోట్లు, ఫెడల్ బోట్లను కలెక్టర్ పరిశీలించారు.

# తెలంగాణ బాట పట్టిన వలస కూలీలు

**★ మూట ముల్లేను సర్దుకున్న కొత్తపేట గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు**



టిప్పర్ లారీల్లో వలస వెళ్తున్న వ్యవసాయ కూలీలు

**హొళగుంద,మేజర్న్యూస్ :** గతంలో ఎన్నడు లేని విధంగా ఈ సారీ జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి.ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన పంటలు చేతికి రాక పూర్తీగా ఎండిపోయాయి.పెట్టిన పెట్టుబడికి దిగుబడి రాక ఆపార నష్టం రైతన్నలకు కలిగింది.కొన్ని గ్రామాలో సాగు చేసిన మిరప పత్తి,కందులు మొదలైన పంటలు పరిస్థితి దయానీయంగా మారడంతో రైతులు ట్రాక్టర్లతో దున్నేసారు.గొర్రెల వదిలి పంటలను మేపించారు.రబీ సీజన్లో ఆయితే పంటల సాగుకు నోచుకోక పోలాలు బీడుగా మారాయి.ఈ తరుణంలో వ్యవసాయ రైతు కూలీలకు మండలంలోని గ్రామీణా ప్రాంతాలలో చెయడానికి పనులు లేకపోవడంతో విజయదశమి పండుగను ముగించుకుని పోరుగు రాష్ట్రాలకు వలస బాట పట్టారు.నిన్న మొన్న కొన్ని గ్రామాలకు చెందిన వారు కర్ణాటక రాష్ట్రానికి,మండలంలోని నెరణికి తాండ గ్రామ పంచాయితీ పరధిలోని మజరా గ్రామమైన కొత్తపేట గ్రామనికి చెందిన వ్యవసాయ కూలీలు తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డి జిల్లాకు గురవారం వలస వెళ్ళారు.గ్రామంలో చెయడానికి పనులు లేక పస్తులు ఉండలేక పిల్ల పాపలతో మూట ముల్లేలను సద్దుకుని రెండు టిప్పర్ లారీలలో 70 కుటుంభాలకు చెందిన వారు వలస వెళ్ళారు.అక్కడ పత్తి,మిరప పంటలలో రోజు వారి కూలీ పని చేసుకుని జీవనం సాగిస్తామని కూలీలు చెప్పారు.గ్రామాల్లో ఎలాంటి ఉపాధి పనులు కల్పించలేదన్నారు.జిల్లా కలెక్టర్ సృజన వలసలను నివారించి గ్రామాల్లోనే కూలీలకు పనులు కల్పించాలని సూచిస్తున్నారు.ఆయితే పనులు ఎక్కడ జరుగుతున్నాయో గానీ వలసలు మాత్రం ఆగడంలేదన్నది చెప్పక తప్పదు.

# సాగు నీరు లేక మిరప పంటలు ఎండిపోతున్నాయి..!

సాగునీటి కోసం నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు..



**పెద్దకడుబూరు, మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండలం. తుంగభద్ర దిగువ కాలువ పరిధిలోని సూగూర్ మేజర్ కాలువ కింద డిస్ట్రిబ్యూటర్-3. కాలువ కింద వందలాది ఎకరాలలో రైతులు మిరపతో పాటు పత్తి పంట కూడా సాగు చేశామని వర్షాలు లేని కిరణంగా పంటలు ఎండిపోతున్నాయని సాగునీరు అందించాలని కల్లుకుంట గ్రామ రైతులు డిమాండ్ చేశారు.ఈ ఖరీఫ్ సీజన్లో సక్రమంగా వర్షాలు కురవకపోవుడంతో వేసిన పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని ,లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పంటలు చేతికి అందకుండా పోతున్నాయని రైతులు ఆవేదన చేశారు. సాగునీటి కాలువల కింద సాగు చేసిన పంటలను బ్రతికించు కొనేందుకు సాగునీరు లేకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు.పంట పొలాలకు సాగునీరు అందించాలని గురువారం పలువురు రైతులు డి. పి. 3బిఆర్ కాలువలోకి దిగి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఎండిపోతున్న పంటలకు సాగునీటిని అందించాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా ఇరిగేషన్ శాఖ అధికారులు స్పందించి తమ పంట పొలాలకు సాగునీరు అందించి తమ పంటలను రక్షించేందుకు తగు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో తమకు ఆత్మహత్యలే శరణ్యం అని వారు హెచ్చరించారు.

# "ధనార్జనే ధ్యేయంగా ఔషద మందుల వ్యాపారం" శీర్షికకు స్పందన




మెడికల్ షాపును తనిఖీ చేస్తున్న డ్రగ్ ఇన్స్పెక్టర్ షేక్పర్వీన్


ధనార్జనే ధ్యేయంగా ఔషద మందుల వ్యాపారం

సూర్య దినపత్రికలో ప్రచురితమైన శీర్షిక

**వెల్దుర్తిరూరల్, మేజర్న్యూస్:** ధనార్జనే ధ్యేయంగా ఔషద మందుల వ్యాపారం అనే శీర్షిక మేజర్న్యూస్లో ప్రచురితమైన సంగతి పాఠకులకు విధీతమే. ఈ సందర్భంగా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ షేక్ పర్వీన్ గురువారం పట్టణంలోని మెడికల్ షాపులను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. దీంతో పట్టణంలోని మెడికల్ షాపు యజమానులు అలర్ట్ అయ్యారు. పట్టణంలోని ప్రతి మెడికల్ షాపును ఆమె పరిశీలించి, వారి దగ్గర ఉన్న మందులను, మందులకు సంబందించిన రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏ మెడికల్ షాపు నిర్వహకుడైనా సరే ప్రజల అనారోగ్యానిన ఆసరాగా చేసుకొని, వారికి శాంపిల్స్ కోసం తీసుకున్న మందులను ఇచ్చినా, డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా ప్రజలకు మందులు అమ్మినా అటువంటి వారిపై శాఖపరమైన చర్యలు తీసుకొని, వారి మెడికల్ షాపును సీజ్ చేస్తామని ఆమె హెచ్చరించారు. అదే విధంగా డ్రగ్స్ ఇన్స్పెక్టర్, సంబందిత అధికారులు నెలకోసారి మెడికల్ షాపులను తనిఖీలు చేయాలని మండల ప్రజలు కోరారు.

# ఆదోనికి ప్రజాప్రతినిధి ఉన్నట్లా.. లేనట్లా..?

**– ఏరియా డెవలప్మెంట్ కమిటీ (అడ్డ)ఎక్కడా..**
**– కరువు కాటకాలకు, వలసలకు చిరునామా ఆదోని**
**– మాజీ టీడీపీ ఇంచార్జీ కృష్ణమ్మ**



సమావేశంలో మాట్లాడుతున్న గుడిసె కృష్ణమ్మ

**ఆదోనిరూరల్,మేజర్న్యూస్ :**ఆదోనికి ప్రజాప్రతినిధి ఉన్నట్లా... లేనట్లా.. ఏరియా డెవలప్ మెంట్ కమిటీ ఎక్కడా అని మాజీ టీడీపీ ఇంచార్జీ కృష్ణమ్మ పేర్కొన్నారు. గురువారం మండిగిరి గ్రామ పంచాయతీలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, కర్నూలు పశ్చిమ ప్రాంతంలో ఉన్నట్టువంటి ఆదోని డివిజన్లోని మండలాలను తీవ్రమైన కరువు మండలాలుగా ప్రకటించి, ఆదోని మండలాన్ని కరువు మండలంగా ప్రకటించకపోవడం ప్రజానిధి ఏం చేస్తున్నట్లు ఆమె ప్రశ్నించారు. రైతులందరూ వర్షాలు లేక విలయ తాండవం చేస్తున్న పరిస్థితులు దాపురించినా పట్టిపట్టనట్లు వ్యవహరించడం శోచనీయమన్నారు. ఇప్పటికే కమిటీ ఆధ్వర్యంలో ఎన్నిసార్లు ప్రజాప్రతినిధులు కరువు, వలసల గురించి చర్చించిన ఫలితం శూన్యమన్నారు. ఎమ్మిగనూరు పర్యటనలో సీఎం జగన్ రైతులు పడుతున్న కష్టాలు, తీవ్రమైన దుర్భర పరిస్థితుల్లో రైతులు ఉన్నారని, ఎక్కడ కాని సభల్లో మాట్లాడిన దాఖలాలు లేవన్నారు. రైతుల గురించి సీఎం మాట్లాడకపోవడం శోచనీయమన్నారు. రాష్ట్రంలో 50సంవత్సరాల కాలంలో ఎన్నడూ లేనంతగా తక్కువ వర్షాలు కురిశాయి. ఖరీఫ్ ఆరంభం నుంచి వర్షాభావం వెంటాడుతూనే ఉంది. ఆగస్టు, అక్టోబర్ నెలలో పరిశీలిస్తే, కొన్ని దశాబ్దాల కాలంలో ఎన్నడూ లేనంతగా తక్కువ వానలు కురిసాయి. దుర్భర పరిస్థితుల్లో రాష్ట్ర రైతులు ఉంటే రైతుల ప్రభుత్వమని చెప్పుకొనే సీఎం జగన్ ఏం చేస్తున్నట్లు, అధికారులు, ప్రజాప్రతినిధులందరూ కూడ పొలం బాట పట్టి రైతులకు అండదండలుగా ఉండాలని చెప్పాలన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వడ్డేమాన్ గోపాల్, మాజీ ఎంపిపి మురళీ, రాఘవరెడ్డి, సాధిక్ వలి, బాబురావు, లక్ష్మీకాంత్రెడ్డి, భరత్కుమార్, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.